www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -21 మంగళవారం 5 మే 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# విజయ్ సంచలనం

| తమిళనాడు | |
|---|---|
| మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు 234 | |
| టివికె | 108 |
| డిఎంకె | 60 |
| సిపిఎం 2 , | సిపిఐ 2 |
| కాంగ్రెస్ | 5 |
| అన్నా డిఎంకె | 47 |
| ఇతరులు | 11 |

## తమిళనాట విజయ విహారం

- ద్రవిడ పార్టీలను మట్టికరిపించిన టీవీకే

-కేరళం 'హస్త'గతం

-సొంత స్థానాల్లో ఓటమి పాలైన మమతా బెనర్జీ, స్టాలిన్ గెలిచి పరువు దక్కించుకున్న విజయన్

ఎన్నికల ర్యాలీలకు అనుమతి లేదన్న ఇసి

# కమలం ప్రభంజనం



పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో 'కమలం'

బెంగాల్లో భారీ మెజారిటీ సాధించిన కమలదళం

- 15 ఏళ్ల తృణమూల్ అధికారానికి తెర

2లో.

| కేరళం | |
|---|---|
| మొత్తం నియోజకవర్గాలు | 140 |
| కాంగ్రెస్ | 63 |
| ఐయుఎంఎల్ | 22 |
| ఇతరులు | 17 |
| సిపిఎం | 26 |
| సిపిఐ | 08 |
| ఆర్.జె.డి | 1 |
| బిజెపి | 3 |

| పుదుచ్చేరి | |
|---|---|
| మొత్తం నియోజకవర్గాలు | 30 |
| ఎన్.ఆర్.కాంగ్రెస్ + | 18 |
| కాంగ్రెస్ | 6 |
| టివికె + | 3 |
| ఇతరులు | 3 |

| పశ్చిమ బెంగాల్ | |
|---|---|
| మొత్తం నియోజకవర్గాలు | 293 |
| టిఎంసి | 77 |
| బిజెపి | 206 |
| కాంగ్రెస్ | 2 |
| వామపక్షాలు | 2 |
| ఇతరులు | 2 |

| అస్సాం | |
|---|---|
| మొత్తం నియోజకవర్గాలు | 126 |
| బిజెపి + | 102 |
| కాంగ్రెస్ + | 21 |
| ఎఐయుడిఎఫ్ | 2 |
| ఇతరులు | 1 |



## రంగస్వామికి తిరుగలేదు

పుదుచ్చేరిలో అధికారం నిలబెట్టుకున్న ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్

టీవీకేకు 2 స్థానాలు..

ఐదోసారి సీఎం కానున్న రంగస్వామి

**న్యూఢిల్లీ,,మే 4,(ప్రజావినికిడి)::** పుదుచ్చేరి ఓటర్లు మరోసారి ఎన్డీయేకే పట్టం కట్టారు. మొత్తం 30 స్థానాల్లో ఆలిండియా ఎన్ఆర్ కాంగ్రెస్ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి 18 సీట్లు గెలిచి అధికారాన్ని నిలబెట్టుకుంది. కూటమిలోని ఎన్ఆర్ కాంగ్రెస్‌కు 12 స్థానాలు, బీజేపీకి 4 స్థానాలు లభించాయి. ఆలిండియా ఎన్ఆర్ కాంగ్రెస్ నేత, ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి, తాను బరిలో నిలిచిన రెండు మిగతా 2లో.

## భారత రాజ్యాంగాన్ని బలపరచిన ఎన్నికలు

ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు

భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన ఎన్నికలు

బెంగాల్ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి

గంగానది, బ్రహ్మపుత్రల ఆశీర్వాదమే ఈ విజయం

అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొనడం ఈ ఎన్నికల విశేషం

తమిళనాడు, కేరళ ప్రభుత్వాలకు అండగా ఉంటా

బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సవంలో మోడీ



**న్యూఢిల్లీ,,మే 4,(ప్రజావినికిడి)::** ఇవాళ భాజపా చరిత్ర సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఐదు రాష్ట్రాల ప్రజలు భారత రాజ్యాంగాన్ని గెలిపించారని అన్నారు. ఇది ప్రజలకు నిజమైన భరోసా ఇచ్చిన రోజు. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ప్రజలకు ధన్యవాదాలు. అని ప్రధాని అన్నారు. మిగతా 2లో.

## మధ్యాహ్న భోజనంలో రాగిజావ

పాఠశాలల్లో మరోమూడేళ్ల కొనసాగేలా ఒప్పందం

మంత్రి లోకేశ్ సమక్షంలో విద్యాశాఖ ఒప్పందం



**అమరావతి,మే 4,(ప్రజావినికిడి)::** ఏపీ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మరో మూడేళ్ల పాటు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం మిగతా 2లో.

## అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలి

ఇకపై 24 గంటల్లోనే వాహన రిజిస్ట్రేషన్..


సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ 24 గంటల్లో పూర్తి చేసేలా కీలక నిర్ణయం

ప్రభుత్వ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై సలహా మండలి ఏర్పాటు

అత్యవసర సేవలు మినహా అన్నీ ఆన్‌లైన్‌లోనే అందించాలని స్పష్టీకరణ

**అమరావతి,మే 4,(ప్రజావినికిడి)::** రాష్ట్రంలో వాహన రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. వాహనం కొనుగోలు చేసిన చోటే రిజిస్ట్రేషన్ పూర్తిచేసేలా, వాహన డీలర్లనే అదనపు రిజిస్ట్రేషన్ అథారిటీగా గుర్తిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం ద్వారా కేవలం 24 గంటల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావాలని, ప్రజలకు ఎలాంటి జాప్యం, మిగతా 2లో.




## విద్యుత్ కొనుగోళ్లపై సీబీఐ విచారణ

భద్రాద్రి, యాదాద్రి ప్రాజెక్టులపై కూడా..భూముల ధరల సవరణకు ఆమోదం

ప్రతి గింజా కొంటాం..రైతులు ఆందోళన పడొద్దు

ఎన్‌డీడీబీతో మదర్‌డెయిరీ ఎంఓయూ..19 సబ్‌స్టేషన్ల వద్ద సోలార్‌ప్లాంట్లు

ప్రభుత్వ సంస్థల పన్నులు, జలమండలి నిధుల క్లియరెన్స్ కోసం ఓటీఎస్

సీఎం అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయాలు : వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి




**హైదరాబాద్,మే 4,(ప్రజావినికిడి)::** విద్యుత్ కొనుగోలు, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్రాజెక్టుల్లో జరిగిన అక్రమాలపై విచారణ కు సంబంధించిన కమిషన్ నివేదికను సీబీఐకు అప్పగించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేసులో ప్రధానంగా అంతర్రాష్ట్ర అంశాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలుండటం తో నిష్పాక్షిక దర్యాప్తు కోసం సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు వివరించింది. జస్టిస్ మదన్ బి.లోకూర్ నేతృత్వంలోని కమిషన్ మొత్తం 114 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందనీ, 2025 జనవరి 4న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆ నివేదికపై తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై అడ్వకేట్ జనరల్ అభిప్రాయం తీసుకోవాలని నిర్ణయించిందని తెలిపింది. ఆ తర్వాతనే సీబీఐకి అప్పగిస్తూ నిర్ణయం మిగతా 2లో.

# విజయ్ సంచలనం కమలం ప్రభంజనం

**న్యూఢిల్లీమే 5,(ప్రజావినికిడి):**
ఐదు రాష్ట్రాల శాసనసభలకు జరిగిన ఎన్నికల్లో ఓటర్లు విభిన్నమైన తీర్పునిచ్చారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో అధికార మార్పిడిని కోరుకున్న ప్రజలు అసోం, పుదుచ్చేరిలో మాత్రం అధికార పార్టీనే మరోసారి గెలిపించారు. తమిళనాడులో టీవీకే అధినేత విజయ్ విజయబావుటా ఎగరేసి అందరినీ ఆశ్చర్యపరచగా బెంగాల్‌లో పదిహేన్నేండ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు తెర పడింది. కేరళంలో యూడీఎఫ్ అధికారా న్ని హస్తగతం చేసుకుంది. తమిళనాడు శాసనసభలో మొత్తం 234 స్థానాలు ఉండగా టీవీకే 107 చోట్ల విజయం సాధించింది. అధికార డీఎంకే 74 స్థానాల కే పరిమితమైంది. అన్నా డీఎంకే- బీజేపీ కూటమి 52 స్థానాలతో సరిపెట్టు కోవాల్సి వచ్చింది. పట్టాలి మక్కల్ కచ్చి (పీఎంకే)కు నలుగు, కాంగ్రెస్‌కు ఐదు స్థానాలు దక్కా యి. సీపీఐ(ఎం), ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (ఐయూఎంఎల్), సీపీఐ, విడుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) రెండేసి స్థానాలు గెలుచుకున్నాయి. పశ్చిమ బెంగాల్ శాసనసభలో 294 స్థానాలు ఉండగా బీజేపీ 206 స్థానాలను గెలుచుకుంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ 81 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్, అమ్ జనతా ఉన్నయన్ పార్టీ (ఏజేయూపీ)కి రెండేసి స్థానాలు వచ్చాయి. సీపీఐ (ఎం), ఆల్ ఇండియా సెక్యులర్ ఫ్రంట్ (ఏఐఎస్ఎఫ్) ఒక్కో స్థానంలో విజయం సాధించాయి. కేరళంలో మొత్తం 140 స్థానాలు ఉండగా కాంగ్రెస్ 63, సీపీఐ (ఎం) 26, ఐయూఎంఎల్ 22, సీపీఐ 8, కేఈసీ 7, ఆర్ఎస్పీ 3, బీజేపీ 3 స్థానాలు గెలుచుకు న్నాయి. ఇతరులు, స్వతంత్రులు 8 స్థానాల్లో విజయం సాధించారు. అసోంలో బీజేపీ 82 స్థానాలు గెలుచుకొని మరోసారి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ 19 స్థానాలు సాధించింది. బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీఓపీఎఫ్), అసోం గణపరిషత్ చెరో పది స్థానాలు దక్కించు కున్నాయి. ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్), రైజోర్‌దళ్ చెరో రెండు స్థానాలు, తృణమూ ల్ కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. పుదుచ్చేరిలో ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్‌సీ) 12 స్థానాలలో విజయం సాధించింది. డీఎంకే ఐదు, బీజేపీ నాలుగు స్థానాలు గెలుపొందగా ఇతర పార్టీలు, స్వతంత్రులు 9 సీట్లలో విజయం సాధించారు.

### చరిత్ర సృష్టించిన విజయ్



తమిళనాడులో సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత జోసఫ్ విజయ్ చంద్రశేఖర్ సంచలనం సృష్టించారు. తమిళ రాజకీయాలలో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. టీవీకేను ఏర్పాటు చేసిన రెండు సంవత్సరాల రెండు నెలల వ్యవధిలోనే ఆయన అధికారాన్ని కైవసం చేసుకున్నారు. తద్వారా యావత్ దేశం దృష్టినీ ఆకర్షించారు. తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో డీఎంకే విజయం సాధిస్తుందని అన్ని ఎగ్జిట్‌పోల్స్ అంచనా వేసినప్పటికీ వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ అప్రతిహత విజయంతో దూసుకుపోయారు. విజయ్ ప్రభావం పెద్దగా ఉండదని, ఆయన కొన్ని ఓట్లు మాత్రమే చీలుస్తారని కొందరు అంచనా వేశారు. హంగ్ ఏర్పడితే ఆయన కింగ్‌మేకర్ అవుతారని మరికొందరు జోస్యం చెప్పారు. అయితే తమిళ ఓటర్లు మాత్రం ఉవ్వెత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి విజరుకు నీరాజనం పలికారు. పార్టీ ఆవిర్భావం తర్వాత తొలి ప్రయత్నంలోనే విజయ్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకోవడం ఇప్పుడు తీవ్ర చర్చనీ యాంశమైంది. విజరు చాలా వరకూ సామాన్యులకే పార్టీ టిక్కెట్లు కట్టబెట్టి తన ప్రత్యేకతను చాటుకున్నారు. రాజకీయ వారసత్వానికి భిన్నంగా కింది స్థాయిలో పనిచేసిన కార్యకర్తలకే ప్రాధాన్యత ఇచ్చారు. తన వద్ద మూడు దశాబ్దాలకుపైగా కారు డ్రైవరుగా పనిచేసి, ప్రస్తుతం సహాయకుడిగా కొనసాగుతున్న రాజేంద్రన్ కుమారుడు శబరినాథన్‌ను చెన్నైలోని విరుగంబాక్కం స్థానం నుంచి పోటీకి దింపి గెలిపించారు. అలాగే రోయపురం స్థానంలో ఆటో డ్రైవర్ కె.విజయ్ థాముకు టిక్కెట్ ఇవ్వగా ఆయన ఐదుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన డాక్టర్ జయకుమార్ (అన్నా డీఎంకే), మాజీమంత్రి రెహ్మాన్ ఖాన్ తనయుడు సుబైర్ ఖాన్‌లను ఓడించి విజయం సాధించారు.

### నాటి అనుచరుడే నేటి ప్రత్యర్థి



బెంగాల్‌లో ఒకప్పుడు తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి వెన్నంటి నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేసిన సువేందు అధికారి ఆ తర్వాత బీజేపీ గూటికి చేరి మమతకు కంటిలో నలుసులా మారారు. మమత ప్రభుత్వాన్ని గద్దె దించడంలో కీలక పాత్ర పోషించారు. బీజేపీ పక్షాన ఆయనే బెంగాల్ తొలి ముఖ్యమంత్రి అవుతారన్న వార్తలు వస్తున్నాయి. నందిగ్రామ్‌లో సెజ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి సువేందు నేతృత్వం వహించారు. మమతతో కలిసి పోరాటం సాగించారు. 2011లో ఏర్పడిన తృణమూల్ ప్రభుత్వంలో ఆయన పలు శాఖలు నిర్వహించారు. పార్టీలో నెంబర్ 2గా కొనసాగారు. అయితే పార్టీలో మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీ హవా నడవడంతో సువేందు తృణమూల్‌తో అనుబంధాన్ని తెంచుకొని బీజేపీలో చేరారు. 2021లో నందిగ్రామ్‌లో సీఎం మమతా బెనర్జీని ఓడించి సంచలనం సృష్టించారు.అసెంబ్లీలో ప్రతిపక్షనేతగా ఎన్నికయ్యారు. ప్రస్తుత ఎన్నికలలో బీజేపీ విజయంలో కీలకపాత్ర పోషించారు.

### అసోంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం



అసోంలో బీజేపీ ప్రభుత్వం వరుసగా మూడోసారి శాసనసభ ఎన్నికలలో విజయం సాధించింది. ఈ ఎన్నికలలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కీలక పాత్ర పోషించారు. అసోంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఆయన మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2015లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన బిశ్వశర్మ అసోం గణపరిషత్, బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ వంటి కీలక ప్రాంతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకున్నారు. తద్వారా కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లను ఏకీకృతం చేశారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం, యూసీసీ అమలు వంటి నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను సమర్థించి హిందూ ఓట్లను సంఘటితపరిచారు. దుందుడుకు ప్రకటనలతో జాతీయవాదిగా గుర్తింపు పొందారు. తరుణ్ గొగోరు నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అసోంను పదిహేను సంవత్సరాల పాటు పాలించింది. దీంతో అక్కడి ప్రజలలో ఆ పార్టీపై వ్యతిరేకత వ్యక్తమైంది. దానిని అవకాశంగా తీసుకున్న బిశ్వశర్మ బీజేపీ వైపు ఓటర్లను ఆకర్షించగలిగారు.

### రెండు స్థానాల్లోనూ 'విజయ్'కేతనం

టీవీకే అధినేత విజయ్ తాను పోటీ చేసిన పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ స్థానాలలో జయకేతనం ఎగరేశారు. పెరంబూర్‌లో ఆయన తన సమీప ప్రత్యర్థి, డీఎంకే అభ్యర్థి ఆర్‌డీ శేఖర్‌పై గెలుపొందారు. తిరుచ్చి ఈస్ట్‌లో అదే పార్టీ అభ్యర్థి ఇరుదయరాజ్‌పై గెలుపొందారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, అన్నా డీఎంకే నేత పళనిస్వామి ఎడప్పాడి నియోజకవర్గంలో 90 వేలకు పైగా ఓట్ల మెజారిటీ సాధించారు. కాగా తెలంగాణ మాజీ గవర్నర్, బీజేపీ అభ్యర్థి తమిళసై మైలాపూర్ నియోజకవర్గంలో మూడో స్థానానికే పరిమితమయ్యారు.

### తమిళనాట కలిసొచ్చేదెవరో?

తమిళనాడులో టీవీకే అతి పెద్ద పార్టీగా అవతరించినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన సంఖ్యాబలం లభించలేదు. దీంతో ప్రభుత్వ ఏర్పాటులో విజరుతో ఎవరెవరు కలిసొస్తారన్న ప్రశ్న తలెత్తుతోంది. టీవీకేకు కాంగ్రెస్, పీఎంకే, డీఎండీకే, లెఫ్ట్ పార్టీలు మద్దతు ఇవ్వవచ్చని స్థానిక మీడియా కథనాలు చెబుతున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్, డీఎండీకే, లెఫ్ట్ పార్టీలు డీఎంకే కూటమిలో ఉన్నాయి. ప్రభుత్వ ఏర్పాటులో కలిసి రావాలని విజరు తండ్రి చంద్రశేఖర్ కాంగ్రెస్‌ను కోరారు.

### కేరళంలో మొదలైన కుర్చీలాట



కేరళంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం సాధించిన వెంటనే కుర్చీలాట మొదలైంది. కాంగ్రెస్ సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, వీడీ సతీశన్, రమేష్ చెన్నితల, శశి థరూర్ ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటి వరకూ ఆ పదవికి యూడీఎఫ్ ఎవరి పేరునూ బయటపెట్టలేదు. 'ఎన్నికైన ఎమ్మెల్యేలు తిరువనంతపురం చేరుకొని శాసనసభాపక్ష సమావేశాన్ని నిర్వహిస్తారు. భాగస్వామ్య పక్షాలతో కూడా చర్చిస్తారు. ఆ తర్వాత యూడీఎఫ్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. ఏదేమైనా నిర్ణయాధికారం కాంగ్రెస్ అధిష్టానానిదే' అని పార్టీ ఎంపీ కె.సురేష్ చెప్పారు. కాగా ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న నేతలు నూతన ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

### తమిళనాడు సీఎం స్టాలిన్ ఓటమి



తమిళనాడులోని కొలత్తూర్ శాసనసభ స్థానంలో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పరాజయం పాలయ్యారు. ఆయనపై టీవీకే అభ్యర్థి వీఎస్ బాలు 8,284 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. బాలుకు 76,796 ఓట్ల రాగా స్టాలిన్‌కు 68,512 ఓట్లు మాత్రమే లభించాయి.

## అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి
# ప్రజా సమస్యలు తెలుసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి**
ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఈ నిర్ణయంతో వాహనదారులు రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తప్పనుంది.సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందాలని, అందుకు అనుగుణంగా అధికారులు వినూత్న ఆలోచనలు చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని మరింత పెంచాలని సీఎం సూచించారు. ఏఐని సమర్థంగా వాడుకునేందుకు నిపుణులతో ఒక సలహా మండలిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, రాష్ట్రంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఒక వర్క్‌షాప్ నిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా మైనింగ్ కార్యకలాపాల పర్యవేక్షణకు మధ్యప్రదేశ్ డ్రోన్ వ్యవస్థను ఎలా వినియోగిస్తుందో అధ్యయనం చేసి, ఏపీలోనూ ఆ విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

రాష్ట్రంలో తీవ్రమవుతున్న ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు 'అవేర్' సాంకేతికతను వాడుకోవాలన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో వడదెబ్బ తగలకుండా మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా, ప్రతి జిల్లా కలెక్టర్‌కు తక్షణ అవసరాల నిమిత్తం రూ.1 కోటి చొప్పున నిధులు విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, బోర్ల మరమ్మతులు చేపట్టాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పథకాల అమలు తీరును, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. కార్యదర్శుల స్థాయి అధికారులు నెలలో 3 రోజులు, శాఖాధిపతులు (హెచ్‌ఓడీలు) 6 రోజులు, జిల్లా కలెక్టర్లు 8 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలతో మమేకం కావాలన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణకు కాల్ సెంటర్ ద్వారా వివరాలు సేకరించాలని సూచించారు. అత్యవసర సేవలు మినహా మిగతా అన్ని ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లోనే అందించాలని స్పష్టం చేశారు. చేపల వేట నిషేధం ముగిశాక, 'అవేర్' డేటా ఆధారంగా చేపలు సమృద్ధిగా లభించే ప్రాంతాల వివరాలను మత్స్యకారులకు తెలియజేయాలని ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని బలపరచిన ఎన్నికలు

**మొదటిపేజీ తరువాయి**
నాలుగు రాష్ట్రాలతో పాటు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని మోదీ దిల్లీలోని భాజపా కార్యాలయానికి సంప్రదాయ పంచెకట్టుతో వచ్చారు. పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన విజయోత్సవ సంబరాల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. బెంగాలీ ధోతితో విచ్చేసిన ప్రధానికి పార్టీ అగ్రనేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. 'మోదీ మోదీ' నినాదాలతో కార్తకర్తలు హోరెత్తించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బెంగాల్ బీజేపీ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు ఉపశమనం కలిగిందన్నారు. పార్టీ కార్యకర్తల సంబరాల్లో నేనూ పాల్గొంటున్నా. బెంగాల్‌లో 93 శాతం పోలింగ్‌తో సరికొత్త రికార్డు సృష్టించారు. తమిళనాడు, కేరళలోనూ పోలింగ్ శాతం బాగా పెరిగింది. దేశంలో 20కిపైగా రాష్ట్రాల్లో భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయి. గంగానది ప్రవహించే ఉత్తరాఖండ్ నుంచి బెంగాల్ వరకూ నెగ్గాం. గంగానది ఆశీర్వాదం వల్లే ఈ విజయాలు దక్కాయి. బ్రహ్మపుత్ర ఆశీర్వాదం వల్ల అస్సాంలోనూ హ్యాట్రిక్ సాధించాం. పుదుచ్చేరిలో 2021లో ఇచ్చిన హామీలను మేం నెరవేర్చాం. బెంగాల్‌లో గెలుపుతో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి లభిస్తుంది. ఇక నుంచి బెంగాల్‌లో భయాందోళనలు ఉండవని ప్రకటించారు. సుపరిపాలన అందించినందుకే ప్రజలు మాకు పట్టం కట్టారు. తమ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే భాజపా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా అంటేనే అభివృద్ధి.. సంక్షేమం అని మోదీ పేర్కొన్నారు.బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అసాధారణమైన, చారిత్రక తీర్పునిచ్చారని, ఆ ఆనందం కార్యకర్తల కళ్లలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్‌లో నూతన చరిత్రను ఆవిష్కరించిన బీజేపీ కార్యకర్తలను అభినందించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ బాధ్యతలు చేపట్టాక ఆయన మార్గదర్శకంలో జరిగిన తొలి ఎన్నికలు ఇవంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకూ ప్రతిచోట కమలం వికసించిందని, కామాక్ష అమ్మవారి ఆశీర్వచనం పుష్కలంగా లభించిందని చెప్పారు. అభ్యుదయ బెంగాల్ కోసం ఆయన కలలుగన్నారని, అది ఇన్నేళ్ల తర్వాత వాస్తవరూపం దాల్చిందని పేర్కొన్నారు. బెంగాల్ ప్రజలు బీజేపీకి ఒక అవకాశం ఇచ్చారని చెప్పారు. బెంగాల్‌లో మార్పుకోరుతూ పవనాలు బలంగా వీచాయని పేర్కొన్నారు. బీజేపీ అంటేనే సుపరిపాలన అనే విషయం ప్రజలకు బాగా తెలుసునని ప్రశంసించారు. స్సాంలో బీజేపీ-ఎన్డీయేను ప్రజలు మరోసారి ఆశీర్వదించారని, అభివృద్ధికి ప్రజలు బాసటగా నిలిచారని ప్రధాని కొనియాడారు. తిరుగులేని తీర్పునిచ్చిన అస్సాం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సర్వోతో ముఖాభివృద్ధికి భరోసాగా ఉంటామన్నారు. దశాబ్దాలుగా పార్టీ, కూటమి ఎదుగుదలకు అవిశ్రాంతంగా కృషి చేసిన బీజేపీ-ఎన్డీయే కార్యకర్తలను అభినందించారు. ముఖ్యమంత్రి ఎన్.రామస్వామి సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం టాక్ రికార్డు, సుపరిపాలనకు మరోసారి పట్టం కట్టిన పుదుచ్చేరి ప్రజలకు మోదీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తలకు అభినందనలు చెప్పారు. కేరళలో విజయం సాధించిన యూడీఎఫ్‌కు ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు. బీజేపీ-ఎన్డీయేకు ఓటు వేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కేరళ ప్రగతి కోసం, వికసిత కేరళం విజన్ సాకారం కోసం తాము పనిచేస్తామని చెప్పారు. కేరళం ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు. తమిళనాడులో మంచి ఫలితాలు సాధించిన విజయ్ టీవీకేను ప్రధాని అభినందించారు. ఎన్డీయేకు మద్దతుగా ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసమస్యలు, వారి జీవనప్రమాణాల మెరుగుదలకు తాము ఎప్పుడూ ముందుంటామని చెప్పారు. తమిళనాడు ప్రగతి, ప్రజాక్షేమానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జెపి నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కొనుగోళ్లపై సీబీఐ విచారణ

**మొదటిపేజీ తరువాయి**
తీసుకున్నామని చెప్పింది. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై పలు విషయాలపై చర్చించింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రు లు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించారు.రాష్ట్రంలోని భూముల ధరలను సవరించాలనీ, వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చు తగ్గులున్న భూములను క్రమబద్ధీకరించాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రభుత్వ అవసరాల కోసం తీసుకునే భూములకు చెల్లించే పరిహారం విషయంలో ప్రభుత్వం ఇచ్చే రేటుకు, మార్కెట్ రేటుకు భారీ వ్యత్యాసం ఉండటంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. మార్కెట్ విలువలు రేషనలైజేషన్ చేయడానికి రిజిస్ట్రేషన్ శాఖకు అనుమతులు ఇచ్చామన్నారు. ఈ నెల 26 కల్లా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరలను సవరిస్తామని తెలిపారు. హిల్ట్ పాలసీలో దరఖాస్తు చేసుకునే వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామనీ, భూముల ధరలు పెరిగేలోపు దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా పది శాతం చెల్లించే వెసులుబాటు కల్పిస్తున్నామని చెప్పారు. మిగతా 90 శాతం 90 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అకాల వర్షాలతో పంటలను నష్టపోయిన రైతులను ఆదుకోవాలనీ, దానికి ఇన్‌చార్జీ మంత్రులు బాధ్యత తీసుకోవాలని సీఎం ఆదేశించారని తెలిపారు. నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సంఘాన్ని(మదర్ డెయిరీ) నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుకు అప్పగించే ఎంవోయూకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందనీ, పాలు, పాల ఉత్పత్తులకు సంబంధించి డైరీ ప్లాంట్ నిర్వహణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ ఎన్‌డీడీబీ చూసుకుంటుందని చెప్పారు. ఉమ్మడి జిల్లాల పరిధిలోని 19 సబ్‌స్టేషన్ల పక్కనున్న ప్రభుత్వ భూముల్లో 20 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.

## మధ్యాహ్న భోజనంలో రాగిజావ

**మొదటిపేజీ తరువాయి**
నిర్ణయించింది. ఈ మేరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్‌తో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026-29 కాలానికి ఈ కార్యక్రమం కొనసాగనుంది. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు సన్నబియ్యంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తోంది. మెనూలో మార్పులు చేసి ఎక్కువ మంది విద్యార్థులకు రుచికరమైన, శుచిగా భోజనం అందించేందుకు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక పర్యవేక్షణ వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ సహకారంతో రాగిజావ పంపిణీ కార్యక్రమం మార్చి 2023లో ప్రారంభమైంది. ఈ ఏడాది ఏప్రిల్‌తో కాలపరిమితి ముగిసింది. విద్యార్థులకు అదనపు పోషకాహారం అందించే ఉద్దేశంతో మరో మూడేళ్లు కొనసాగించాలని విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది.

## రంగస్వామి కి తిరుగలేదు

**మొదటిపేజీ తరువాయి**
స్థానాల నుంచీ విజయం సాధించారు. ఆయన తట్టంచవడి నియోజకవర్గం నుంచి తన సమీప ప్రత్యర్థి నెయ్యం మక్కల్ కళగం అభ్యర్థి ఈ. వినాయగంపై 4,441 ఓట్ల తేడాతో, మనగలం నియోజకవర్గం నుంచి డీఎంకే అభ్యర్థి ఎస్ రంగన్‌పై 7050 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2021 ఎన్నికల్లోనూ ఆయన యానాం, తట్టంచవడి స్థానాల నుంచి పోటీ చేశారు. అప్పట్లోనూ రెండుచోట్లా గెలిచారు. అయితే యానాం సీటును వదులుకొని, తట్టంచవడిని అట్టిపెట్టుకున్నారు. కాగా 30 స్థానాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలయెన్స్ 6 స్థానాలు గెలుచుకుంది. ఈ కూటమిలో కాంగ్రెస్‌కు ఒక స్థానం, డీఎంకేకు ఐదు స్థానాలు దక్కాయి. ఇక విజయ్ పార్టీ టీవీకే రెండు స్థానాలు గెలుచుకోవడం విశేషం. అన్నాడీఎంకే, ఎల్‌జీకే, నెయ్యం మక్కల్ కళగమ్ ఒక్కో స్థానంలో, ఇతరులు మూడు స్థానాల్లో గెలుపొందారు. రంగస్వామి క్యాబినెట్‌లోని మంత్రులు తిరుమురుగన్ (కారైకాల్ నార్త్), వీపీ శివకొలుందు (లాస్పేట్) గెలుపొందారు. గత ఎన్నికల్లో ఎన్ఆర్ కాంగ్రెస్ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి సరిగ్గా సాధారణ మెజారిటీ అయిన 16 స్థానాలను సాధించింది. ఇందులో ఎన్ఆర్ కాంగ్రెస్‌కు 10 స్థానాలు, బీజేపీకి 6 స్థానాలు దక్కాయి. అప్పట్లో డీఎంకేకు 6, కాంగ్రెస్‌కు 2 సీట్లు, ఇతరులకు 6 సీట్లు లభించాయి. ఈసారీ రంగస్వామియే ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే నాలుగుసార్లు (2001-2006, 2006-2008, 2011-16, 2021-26) ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పుదుచ్చేరిలో సొంత పార్టీ పెట్టిన మూడు నెలల్లోనే ఆయన ముఖ్యమంత్రి అయ్యారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 5 మే 2026

## రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో

# ప్రజావాణికి(89) ఫిర్యాదులు..






**రంగారెడ్డి,(ప్రజావినికిడి):** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (89) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ శాఖ.. 24, ఇతర శాఖలు 65,మొత్తం 89 దరఖస్తులు అందాయి.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి మాట్లాడుతూ,ఈ నెల 4వ తేదీ నుండి ప్రారంభమైన రైతు వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని వివరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా జనాభా గణన-2027 కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. స్వీయగణన ఆన్ లైన్ పోర్టల్ (se.census.gov.in) వెబ్ సైట్ ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని,ఏప్రిల్ 26 నుండి ప్రారంభమయిన ఈ స్వీయగణన కార్యక్రమం మే 10 వరకు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ స్వీయ గణన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేయాలని అన్నారు.స్వీయ గణన లో గుర్తించబడిన ఉద్యోగులు సర్వే నిమిత్తం ఇంటికి వచ్చినపుడు మీ ఐడి వివరాలు తెలియపరచాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లుసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు





## మూడు రాష్ట్రాలలో బిజెపి అధికారం

### షాద్ నగర్ లో అంబరాన్నంటిన బిజెపి నాయకుల సంబరాలు



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** దేశంలోని పశ్చిమబెంగాల్,అస్సాం, పుదుచ్చేరి,మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించిన సందర్భంగా బిజెపి పట్టణ నాయకులు శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు కార్యకర్తలతో విజయోత్సవ సంబరాలు షాద్ నగర్ ముఖ్య కూడలిలో జరుపుకోవడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బెంగాల్లో బిజెపికి చరిత్రాత్మక విజయం అని అన్నారు.మమతా బెనర్జీ(దీది) నీ ఆరాచకాలను బెంగాల్ ప్రజలు మట్టి కరిపించారని అన్నారు.ఈ గెలుపు దేశ ప్రజలందరికీ అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడ బిజెపి జెండా ఎగురవేస్తాం అని అన్నారు.ఈయొక్క కార్యక్రమంలో బిజెపి నాయకులు కందూరి మనోహర్ రెడ్డి, ఇస్నాతి శ్రీనివాస్,కౌన్సిలర్ ప్యాట అశోక్,వంశీకృష్ణ,మోహన్ సింగ్,చెట్ల వెంకటేష్,తాంద్ర రమేష్ రెడ్డి,మల్చలం మురళి,చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి,పిట్టల సురేష్,మఠం ఋషికేష్ క్యామ మహేష్,శ్యామ్ సుందర్ రెడ్డి, ఉపసర్పంచ్ గంగాధర్,వెంకటేష్ యాదవ్,కిరణ్ గౌడ్,కుడుముల బాల్ రాజ్, వెంకనోళ్ల వెంకటేష్,అనిల్ కుమార్ గౌడ్,హరీష్ ముదిరాజ్,కృష్ణ యాదవ్,రఘు,ప్రశాంత్ గౌడ్, దివిటి వెంకటయ్య,బాల్ రెడ్డి, బాస్కర్,శ్రావణ్, కిషన్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి,నర్సింహ్మా, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం..
## మండలంలో సంబరాలు



**వాజేడు,మే 5,(ప్రజావినికిడి):** బెంగాల్ లో విజయం సాధించడం గొప్ప పరిణామం అనేక మంది కార్యకర్తల బలిదానం త్యాగాలు ఫలితం బెంగాల్ విజయం అదే విదంగా అస్సాం లో మూడో సారి తిరిగి బీజేపీ గెలవడం పుదుచ్చేరి లో బీజేపీ నేతృత్వంలో చీణూ గెలవడం మూడు రాష్ట్రాల్లో బీజేపీ



విజయాన్ని పురస్కరించుకొని వాజేడు మండలం కేంద్రం లో బాణాసంచా కాల్చి మిఠాయి లు పంచి సంబరాలు చేసుకున్నారు ఈ క్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పెద్ది జగపతిబాబు, సీనియరు నాయకులు కందుల రామ్ కిషోర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ సాగి సీతారామరాజు, యలం సుబ్బయ్య, బడే షణ్ముఖారావు, శ్రీను నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## షాద్ నగర్ నియోజకవర్గంలో రైతు వేదికల్లో

# జోరుగా రైతు వారోత్సవాలు..





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఫరూఖ్ నగర్ మండలంలోని ఐదు రైతు వేదికలలో సోమవారం రైతు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారులు భూసార పరీక్ష విధానము,ఎరువుల సమతుల్యత మరియు నానో ఎరువుల వాడకం గురించి వివరించడం జరిగింది.

ఈ సందర్భంగా రైతులకు పంటల వారీగా ఎరువుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ,నీటి నిర్వహణ,(పంటల మార్పిడి), పచ్చి రొట్ట పంటల ప్రాధాన్యత గురించి కూడా వివరించడం జరిగింది.అలాగే సమయానుకూలంగా పంటల పరిశీలన చేయడం ద్వారా తెగుళ్ళు,పురుగులను ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలని దీని వల్ల పోషకాల లోపాలను గుర్తించి తద్వారా సమగ్ర పోషక యాజమాన్యం పాటించవచ్చని తెలపడం జరిగింది.ప్రభుత్వం రెవెన్యూ గ్రామానికి ఒక సాయిల్ వాలెంటర్లను నియమించిందని వీరి ద్వారా గ్రామంలోని రైతుల పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించి తద్వారా వచ్చిన భూసార పరీక్ష కార్డు ద్వారా పోషక లోపాలను గుర్తించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ముఖ్యంగా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ జీవన ఎరువుల వైపు రైతులు ఆలోచించాలని,సహజసిద్ధమైన వ్యవసాయం ద్వారా పెట్టుబడి తగ్గడంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుందని చెప్పారు.సరైన పద్ధతిలో సరైన మోతాదులో సరైన సమయంలో ఎరువులు యాజమాన్యం పాటిస్తే చాలావరకు తెగుళ్ల మరియు పురుగుల బెడద ఉండదని వివరించారు.గత నెలలో మట్టి నమూనాలను సేకరించిన కొందరి రైతుల ఫలితాల కార్డులను కూడా అందజేయడం జరిగింది. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియాలో ఎంతో లాభదాయకంగా ఉంటుందని,ఇది నేరుగా పత్రాలపై పడి పత్ర రంధ్రాల ద్వారా అమోనికల్ నైట్రేట్ రూపం నుంచి నైట్రేట్ రూపంలోకి మారి మొక్క అంతటికి సుమారు 80% వరకు లభ్యమవుతుందని తెలిపారు.అలాగే ఇది వాతావరణానికి హానికరం కాదని వివరించారు.అలాగే రైతు సోదరులందరూ ఎరువుల నియంత్రణ పాటిస్తూ ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని,ఇది మానవాళి మనుగడకు ఎంతో అవసరమని చెప్పారు.అవసరానికి మించి ఒకే విడతలో ఎరువుల వాడకము చేయకూడదని,

విడతల వారీగా వాడడం వల్ల మొక్కలు సమతుల్యంగా పెరుగుతాయని తెలిపారు.రైతులందరూ సమగ్ర ఎరువుల యాజమాన్యం,

పోషకాల సమతుల్యత,సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి సరైన యాజమాన్యం పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో సంబంధిత సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# మండలంలో రైతు వారోత్సవాలు

**వాజేడు, మే 5,(ప్రజావినికిడి):** 99,రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా 04, నుండి 09.తేది వరకు రైతు వారోత్సవాలు జరుగుతాయని సోమవారం రోజున వ్యవసాయ శాఖ తరుపున మొదటి రోజు రైతు వారోత్సవం వాజేడు మండలం లోని ప్రతి రైతు వేదికలో సమావేశం నిర్వహించడం జరిగింది.దీనిలో భూసార పరీక్షా మరియు సాయిల్ హెల్త్ కార్డు ఉపయోగాలు ఇంకా మట్టి నమూనా తీసే విధానం,ఎరువుల వాడకాన్ని తగ్గించి తక్కువ పెట్టుబడి తొహ్ ఎక్కువ లాభసాటి వ్యవసాయం మరియు నానో యూరియా ఇంకా డిఎపి ఉపయోగాలు చెప్పడం జరిగింది.



నేచురల్ ఫర్మింగ్ కింద అరుణాచాలపురం గ్రామానికి ఎంచుకోవడం జరిగింది.దీనిలో 125 మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం చేయించడం జరుగుతుంది.

05. నుండ

07.వరకు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ హన్మకొండ లో మెగా కిసాన్ మెల నిర్వహించడం జరుగుతుందిమన వాజేడు మండలం 06 న ప్రతి రైతు వేదిక నుండి ఒక్క ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడు సర్పంచ్ మూరుమూరు సర్పంచ్ ఏడ్జర్లపల్లి సర్పంచ్, వాజేడు ఎఈఓ జాఫర్, ఎఈ ఎలక్ట్రిసిటీ, రైతులు పాల్గొన్నారు.

## దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

### స్థానిక వ్యతిరేకతతోనే కేరళలో కాంగ్రెస్ విజయం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్య



**కరీంనగర్,మే 4,(ప్రజావినికిడి)::** దేశమంతా ఇక డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. పశ్చిమబెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని.. బంగ్లా చొరబాటు దారులకు దారులు మూసుకుపోయాయని సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కలలు కంటున్నారని అన్నారు. సీఎం ఎక్కడికి వెళ్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఓటమినేనని ఎద్దేవా చేశారు. కేరళంలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండటంతోనే.. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు కొంత అనుకూలంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ రావాలని ప్రజలు కోరుకున్నారని అన్నారు. బీజేపీకి అసలు ప్రచారకర్త రాహుల్ గాంధీనేనని బండి సంజయ్ సెటైర్లు గుప్పించారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రాజకీయాలు చేసేందుకు ప్రయత్నించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తమిళనాడు సీఎం స్టాలిన్‌కు ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టులాంటివని బండి సంజయ్ అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లోనూ మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్లు రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ దుకాణంలో జరిగిన కాల్పుల ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాల్సింది పోయి.. ఈ ఘటనను రాజకీయ కోణంలో చూస్తున్నారని విమర్శించారు. దుకాణం యాజమాన్యంతో మాట్లాడానని, బాధితులకు అండగా నిలవాలని కోరానని అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నిరుపేద రైతుకు కన్నీళ్లు

- నేను బ్రతికే ఉన్నా.. నా భూమిని ఎలా మాయం చేస్తారు..
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు కుటుంబ సభ్యులు..
- పూర్తి రికార్డులు పరిశీలించి న్యాయం చేస్తా:తహసీల్దార్







**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
తాను బ్రతికే ఉన్నప్పటికీ,తన పేరిట ఉండాల్సిన భూమిని అక్రమంగా ఇతరుల పేరిట మార్చేశారని ఓ రైతు గొల్లుమన్నాడు.న్యాయం కోసం భార్యాబిడ్డలతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగిన ఘటన ఫరూక్ నగర్ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది.

**ఘటన వివరాల్లోకి వెళ్తే..**

ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి చెందిన మైస బలయ్య తండ్రి పోచయ్య ఒక సాధారణ నిరుపేద రైతు. ఎలికట్ట శివారులో ఆయనకు పూర్వీకుల నుండి వచ్చిన భూమి ఉంది.సర్వే నెంబర్ 483లో 29 గుంటలు,సర్వే నెంబర్ 484లో ఒక ఎకరా 14 గుంటలు.. మొత్తంగా సుమారు రెండు ఎకరాల పొలం బలయ్య పేరిట రికార్డుల్లో ఉండేది.అయితే 2005 వరకు తన పేరిట ఉన్న భూమిని దొంగ పత్రాలు సృష్టించి నా భూమిని కాజేశారని ఆరోపించారు. కొంత కాలం క్రితం భూమి వివరాలను పరిశీలించగా,తన పేరుకు బదులు ఇతరుల పేర్లు ఉండటం చూసి సదరు రైతు దిగ్భ్రాంతికి గురయ్యాడు. అనంతరం కోర్టులో కేసు వేశామని, ప్రస్తుతం తమ భూమిని కబ్జా చేసిన వ్యక్తులు ఇతర పనులు చేస్తున్నారని,వారిని అడ్డుకోకపోతే తమని చంపేస్తామని బెదిరిస్తున్నారని రైతు బాలయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

### భూ కబ్జాపై రైతు ఆవేదన

నేను కళ్లముందే కనిపిస్తున్నా..కానీ రికార్డుల్లో మాత్రం నా భూమిని మాయం చేశారు. భూమిపై కోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ,నిబంధనలకు విరుద్ధంగా ఇతరుల పేరిట మార్పిడి ఎలా చేస్తారు అని బలయ్య అధికారులను నిలదీశారు.కబ్జాదారులు తనను తన సొంత పొలంలోకి కూడా వెళ్లనివ్వడం లేదని,ప్రాణహాని తలపెడుతున్నారని ఆయన ఆరోపించారు.
తమకు ఉన్నది ఆ కొద్దిపాటి భూమి మాత్రమేనని,అది కూడా పోతే తమ కుటుంబం రోడ్డున పడుతుందని కన్నీటి పర్యంతమయ్యారు.బాధితులు తహసీల్దార్ కార్యాలయం గేటు ముందు బైఠాయించి ఆందోళన చేయడంతో విషయం తెలుసుకున్న తహసీల్దార్ నాగయ్య బాధితులతో మాట్లాడారు.వారికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు.రికార్డుల మార్పిడి ఎలా జరిగిందనే అంశంపై విచారణ జరుపుతామని,2005 కంటే ముందు తరువాత రికార్డులు పూర్తిగా పరిశీలిస్తామని తహసీల్దార్ తెలిపారు.రెండు రోజుల్లో భూమికి సంబంధించిన అన్ని పాత రికార్డులు తనిఖీ చేస్తామన్నారు.
ఎక్కడ తప్పు జరిగిందో గుర్తించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. తహసీల్దార్ హామీతో రైతు కుటుంబం ప్రస్తుతానికి శాంతించినప్పటికీ,తమకు భూమి దక్కకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,తమ భూమిని తమకు అప్పగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రస్తుత రాజకీయాలపై జనం విసిగిపోయారు

**తమిళనాడు ఫలితమే ఇందుకు నిదర్శనం**

**టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పోస్ట్**



**హైదరాబాద్,,మే 4,(ప్రజావినికిడి)::** ప్రస్తుతం ఉన్న రాజకీయ వ్యవస్థలు, నాయకుల అధికార దాహంతో ప్రజలు విసిగిపోయారని, భ్రష్టుపట్టిన ఈ చరిత్రను మార్చడానికి కొత్త రాజకీయ శక్తులు ఉద్భవించాల్సిన సమయం ఆసన్నమైందని టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు. తమిళనాడు ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాదని, అది దేశం మొత్తానికి ఒక బలమైన సంకేతమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం.. తెలంగాణలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనతో ప్రజలు విసిగిపోయారని భావిస్తున్న కవిత, తన కొత్త పార్టీని ఒక ప్రత్యామ్నాయ శక్తిగా ప్రజల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులో సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా వచ్చిన మార్పును ఉదహరిస్తూ, తెలంగాణలో కూడా అటువంటి మార్పు అనివార్యమని కవిత పరోక్షంగా హెచ్చరించారు. రాష్ట్రంలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న పార్టీలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని.. అందుకే ప్రజలు ఇప్పుడు కొత్త గొంతుక కోసం ఎదురుచూస్తున్నారని ఆమె ఈ పోస్ట్ ద్వారా చెప్పుకొచ్చారు. పాత రాజకీయ శక్తుల వల్ల వ్యవస్థ దెబ్బతిందని, దానిని ప్రక్షాళన చేయాలంటే సరికొత్త సిద్ధాంతాలతో కూడిన నాయకత్వం రావాలని ఆమె బలంగా విశ్వసిస్తున్నారు. తన పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' కొత్తది కావడం వల్ల, ప్రజలు తమకు ఒక్క అవకాశం ఇస్తారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారుతుందని, పాత శక్తులకు కాలం చెల్లి కొత్త శక్తులు అధికారంలోకి వస్తాయని ఆమె ధీమాగా ఉన్నారు. మార్పు అనేది సమాజానికి సహజమని, తమిళ ప్రజల చైతన్యం తెలంగాణలో కూడా కనిపిస్తుందని ఆమె విశ్లేషించారు. కవిత మాటలు అధికార పక్షాలకు సవాలు విసిరేలా ఉండటమే కాకుండా, రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఆమె తన పార్టీ పాత్రను ఎంత కీలకంగా భావిస్తున్నారో స్పష్టం చేస్తున్నాయి.తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసిన వేళ, తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కవిత చేసిన సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది.

## లంచగొండి ఉద్యోగి పట్టివేత

**హైదరాబాద్,,మే 4,(ప్రజావినికిడి)::** బోరబండ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు చేపట్టింది. జూనియర్ అసిస్టెంట్ శ్రీలత రూ.లక్ష లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. డీఎస్పీ మాజిద్ అలీఖాన్ ఆధ్వర్యంలో సోదాలు కొనసాగాయి.

## ముస్లింలకు రేవంత్ శుభవార్త

**హజ్ ఖర్చులను ప్రభుత్వం భరించేలా భరోసా**

**హైదరాబాద్,,మే 4,(ప్రజావినికిడి)::**
తెలంగాణ ప్రభుత్వం హజ్ యాత్రికులకు గుడ్ న్యూస్ తెలిపింది.
పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఇంధన ధరల పెరుగుదల నేపథ్యంలో హజ్ యాత్ర ఖర్చులు భారీగా పెరిగాయి. ఈ అదనపు భారాన్ని పేద ముస్లిం సోదరులపై పడకుండా, ఆ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హజ్ యాత్రికులకు అదనంగా అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది. ఈ నిర్ణయం వల్ల సుమారు 7 వేల మంది హజ్ యాత్రికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ముస్లిం యాత్రికులకు ఈ నిర్ణయం ఎంతో ఉపశమనాన్ని ఇస్తుంది. ముస్లిం సోదరులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాష్ట్రంలోని హజ్ యాత్రికులు, మైనారిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
--------

## అకాల వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

**ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు ఆదేశాలు -అధికారులతో మంత్రి ఉత్తమ్ కాన్ఫరెన్స్**



**హైదరాబాద్,,మే 4,(ప్రజావినికిడి)::**
అకాల వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నతాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 14.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ.2001.96 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. రానున్న 3 నుంచి 4 రోజుల పాటు అకాల వర్షాలు పడే అవకాశం ఉంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఈదురుగాలులు, వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున నల్గొండ, నిజామాబాద్ జిల్లాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి. వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైనన్ని తార్పాలిన్లు (పాలీథిన్ కవర్లు) సిద్ధంగా ఉంచాలి. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేలా అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి' అని అన్నారు.

## రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

**ప్రభుత్వానిది మొద్దు నిద్ర**

**కరీంనగర్ దోపిడీ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**కరీంనగర్ ,మే 4,(ప్రజావినికిడి)::**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, నేరాల్లో రాష్ట్రం బీహార్, ఉత్తరప్రదేశ్‌తో పోటీ పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ షాపులో జరిగిన దోపిడీ, కాల్పుల నేపథ్యంలో సోమవారం ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "ప్రభుత్వం, పోలీసులు ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టడం, సోషల్ మీడియా పోస్టులకు వేధించడంపై చూపే శ్రద్ధ.. ప్రజల భద్రతపై చూపడం లేదు. కరీంనగర్‌లో పట్టపగలు తుపాకులతో వచ్చి దోపిడీ చేయడం అత్యంత దుర్మార్గం. ఘటన జరిగి 32 గంటలైనా నిందితులను పట్టుకోకపోవడం పోలీసు వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం' అని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కరీంనగర్‌ను సేఫ్ సిటీగా మార్చేందుకు 769 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించామని, గంగుల కమలాకర్ చొరవతో వేల సంఖ్యలో కెమెరాలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. నేడు నేరగాళ్లకు పోలీసులంటే భయం లేకుండా పోయిందని, దుండగులు పారిపోయింది పోలీసుల భయంతో కాదనీ.. షాపు సిబ్బంది చనిపోయారని భావించి మాత్రమే' అని అన్నారు.

**బండి సంజయ్ వైఖరిపై ప్రశ్నలు**
'నగల దుకాణంలో నలుగురు సిబ్బందికి తుపాకీ గాయాలైతే, జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల్లో ఒక్కరికైనా బాధితులను చూసే సమయం లేదా? కేంద్ర మంత్రి బండి సంజరుకి శవాల మీద రాజకీయాలు తప్ప ఏమీ తెలియదు. రాష్ట్రంలో దోపిడీ జరిగితే హోంశాఖను, రేవంత్‌రెడ్డిని నిలదీయాల్సింది పోయి బీఆర్ఎస్‌పై పడతారేంటి? రేవంత్‌రెడ్డిపై సంజరుకి అంత ప్రేమ ఎందుకు?' అని కేటీఆర్ ప్రశ్నించారు. పోలీసులు 20 ఏండ్ల నాటి కేసులను తవ్వి తీసి బీఆర్ఎస్ కార్పొరేటర్లను ఇబ్బంది పెడుతున్నారన్నారు. అధికారం శాశ్వతం కాదని, అతిగా వ్యవహరిస్తున్న అధికారులపై తాము అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు కాపాడలేని పోలీస్ వ్యవస్థ ఎందుకు? అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కూర్చోవడం కాదని, శాంతి భద్రతలను కమాండ్ చేయడం నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, దోపిడీ దొంగలను వెంటనే పట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్ తదితరులు ఉన్నారు.

# మొక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి/,మే 4,(ప్రజావినికిడి):::**మండల కేంద్రంలోని మక్కల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా రైతులు గన్నీ బ్యాగులు, లారీలు అందుబాటులో లేక కాంటాలు కాక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.ఏ పని చేయాలన్నా డబ్బులు వసూలు చేస్తున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ దమ్ముంటే కొనుగోలు కేంద్రాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉత్సవాలు చేయాలని అన్నారు.మార్కెట్లలో రైతు మేళాలు నిర్వహిస్తే కాంగ్రెస్ నేతలకు రైతులే బుద్ధి చెప్తారని అన్నారు.రైతులకు గన్నీ బ్యాగులు, లారీలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు రైతులకు ఇబ్బందులు కలుగకుండా గన్ని బ్యాగులు, లారీ లను ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు.ఈ నెల 6 వ వరంగల్ లో నిర్వహిస్తున్న రైతు సభ కు మీరందరు స్వచ్ఛందంగా పాల్గొనాలని రైతులకు పిలుపునిచ్చారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ వైస్ చైర్మన్



**రాయపర్తి/,మే 4,(ప్రజావినికిడి):::**మండల కేంద్రంలోని ఐకేపీ,ఉషోదయ ఎఫ్‌పీసీ, మండలంలోని గణేష్ కుంట తండా, ఊకల్, జయరాం తండా(ఎస్), తిర్మలలాయపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కిష్టారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని సూచించారు.వరి ధాన్యానికి ఏ గ్రేడ్ రకానికి రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర ప్రభుత్వం అందిస్తున్నదని పేర్కొన్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, చారిత్రాత్మకంగా రెండు లక్షల వరకు రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,గ్రామ సర్పంచులు గారె సహేంద్రబిక్షపతి, మునావత్ రఘు, బానోతు లాలిహరిసింగ్ , బానోత్ రమేష్,పెండ్లి మహేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ మచ్చ రమేష్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్,ఎండి నయీమ్మాందాటి సుదర్శన్ రెడ్డి, పిరని ప్రవీణ్, ఎండి ఉస్మాన్, పాల్వంచ కోటేశ్వర్, సీసీలు యాదగిరి, సుధాకర్ సుధాకర్, రవళి , వెంకన్న,సీ ఏ లు యాకయ్య,రమ్య, వెంకన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని
## సిపిఐ ఆధ్వర్యంలో రైతుల రాస్తారోకో'
### ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిరసన.. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం



**ఎల్కతుర్తి/,మే 4,(ప్రజావినికిడి):::**



ప్రభుత్వం వెంటనే మక్కలు, వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో రైతులు భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసనలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి మాట్లాడుతూ.. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించి 15 రోజులు గడుస్తున్నా, అధికారుల నిర్లక్ష్యం వల్ల ధాన్యం రాశులు రోడ్లపైనే మూలుగుతున్నాయని మండిపడ్డారు.ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించినా, క్షేత్రస్థాయిలో రైస్ మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. నిబంధనల పేరుతో క్వింటాల్‌కు 8 కిలోల తరుగు తీయడం దారుణమని, వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని భిక్షపతి పేర్కొన్నారు. రైతే దేశానికి వెన్నెముక అనే నినాదాన్ని ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని విమర్శించారు.ధర్నా విషయం తెలుసుకున్న ఎస్ఐ నరసింహారావు అక్కడికి చేరుకుని, అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వుట్కూరి రాములు, బి.కె.యం.యు జిల్లా కార్యదర్శి కర్రె లక్ష్మణ్, సిపిఐ మండల కార్యదర్శి శనగరం రాజకుమార్, నాయకులు గడ్డం రాజనర్సు, తిరుమల, లలిత, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనీ ఎస్టీ కమిషన్ సభ్యునికి వినతి



**రాయపర్తి/,మే 4,(ప్రజావినికిడి):::**మండలంలోని తండా గ్రామంలో ఇటీవల అనుమానస్పదంగా మృతి చెందిన గుగులోత్ మహేశ్వరీ కుటుంబానికి న్యాయం చేయాలనీ కోరుతూ సోమవారం హైదరాబాద్ లో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు బాధిత కుటుంబ సభ్యులతో కలసి రాష్ట్ర ఎస్టి యూనియన్ ఉపాధ్యాక్షులు భూక్యా సురేందర్ రాథోడ్ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాలోత్ వసుందర్,కొత్తూరు ఉప సర్పంచ్ చిప్ప శ్రీనివాస్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి సస్పెండ్ చేయడం సరికాదు

**రాయపర్తి/,మే 4,(ప్రజావినికిడి):::**తమను బిఆర్ఎస్ నుండి సస్పెండ్ చేయడం సిగ్గు చేటు అని ఊకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సదా శ్రీనివాస్, అన్నారు.సోమవారం అయన విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది నాయకులు కావాలనే తనను సస్పెండ్ చేయడం జరిగిందని అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం పని చేయడం జరిగిందని అన్నారు.అలాంటి తమపై కొంతమంది నాయకులు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

# గన్నారం లో చలి వేంద్రం ప్రారంభం



**రాయపర్తి/,మే 4,(ప్రజావినికిడి):::**మండలంలోని గన్నారం గ్రామంలోని ఎస్సి కాలనీ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వెంద్రాన్ని సోమవారం గ్రామ వార్డు మెంబర్ ల్యాదల్ల ప్రేమలతలక్ష్మినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చలి వెంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనగాం యాకయ్య, అబ్బర బోయిన సారంగం, జనగాం చిన్న యాకయ్య, మేడా క్రాంతి, యాదల్ల అనిల్, బరిగల యాకయ్య జనగాం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు,

# టివికె అధినేత విజయ్ సృష్టించిన ప్రభంజనం అసాధారణం: కెటిఆర్





రాజకీయాల్లో దశాబ్దాలుగా పాతుకుపోయిన మూస పద్ధతులను, సంప్రదాయ రాజకీయ సూత్రాలను చెరిపివేస్తూ తమిళగ వెట్రి కళగం (టివికె) అధినేత విజయ్ సృష్టించిన ప్రభంజనం అసాధారణం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుత విజయాన్ని నమోదు చేసిన తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్‌కు కెటిఆర్ ఎక్స్ వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సమకాలీన రాజకీయాల్లో "సంచలనం" అనే పదానికి నిలువెత్తు రూపం నేటి పరిణామాలు అని వ్యాఖ్యానించారు. మీ నాయకత్వంలో తమిళనాడు రాష్ట్రం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని, సరికొత్త పుంతలు తొక్కుతూ బలోపేతం అవుతుందని ఆశిస్తున్నాను అంటూ టివికె అధినేత విజయ్‌ను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు.

# అకాల వర్షం: కుదేలైన రైతు..
## ఆదుకోవాలని డిమాండ్
### తడిసిన ధాన్యం, మొక్కజొన్న పంటలు
### టీడీపీ రైతు సంఘం నాయకులు రావూరి రవి ప్రసాద



**తల్లాడ/ ,మే 4,(ప్రజావినికిడి):::;** నియోజకవర్గ వ్యాప్తంగా నిన్న కురిసిన అకాల వర్షం అన్నదాతను నిలువునా ముంచింది. కోతకు వచ్చిన మొక్కజొన్న, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రాశులు వర్షార్పణం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ రైతు సంఘం నాయకులు రావూరి రవి ప్రసాద్ సోమవారం పంట నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోళ్లలో చేస్తున్న జాప్యం వల్లే నేడు రైతులు ఈ దుస్థితిని ఎదుర్కోవాల్సి వస్తోందని మండిపడ్డారు. ధాన్యం నిల్వలకు సరిపడా గోనె సంచులు సరఫరా చేయకపోవడం, రవాణాలో లారీ యజమానులు క్వింటాకు 20 రూపాయల వరకు అక్రమ వసూళ్లకు పాల్పడుతుండటం దారుణమని ధ్వజమెత్తారు. రైతు ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్లముందే తడిసిపోతుంటే ప్రభుత్వం మొండివైఖరి ప్రదర్శించడం సరికాదు అని ఆయన విమర్శించారు.అంతేకాకుండా, కాటా పూర్తయి నెల రోజులు గడుస్తున్నా నేటికీ రైతుల ఖాతాల్లో నగదు జమ కాలేదని, తక్షణమే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు తగిన పరిహారం చెల్లించి ఆదుకోవాలని రవి ప్రసాద్ కోరారు.

# ముప్పేట దాహం తీరుస్తూ.. సేవా దృక్పథం
## గిరిజన వాడలో మంచినీటి కేంద్రం ఏర్పాటు




**తల్లాడ/ ,మే 4,(ప్రజావినికిడి):::;**ఎండలు మండుతున్న వేళ ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర టీసీసీ మండల అధ్యక్షుడు, పాస్టర్ కె.వి. ఇజ్రాయిల్ అన్నారు. మండల పరిధిలోని స్థానిక గిరిజన వాడలో వృద్ధులు, చిన్నారుల సౌకర్యార్థం ఆయన సొంత ఖర్చుతో మంచినీటి డబ్బాలను ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రతి ఒక్కరూ దాహంతో ఇబ్బంది పడకుండా ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా గిరిజన వీధుల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్న సంకల్పంతో ఈ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాల్మన్, తేలపుట్ల కృష్ణయ్య, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జి.వో. 17ను రద్దు చేయాలి
### : భీమ్ వారియర్స్ డిమాండ్ -ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు అన్యాయం చేస్తే సహించం
### వైరాలో నిరసన.. పాత టెండర్ విధానమే కొనసాగించాలి.

**వైరా/ ,మే 4,(ప్రజావినికిడి):::** గురుకుల పాఠశాలలు, కళాశాలలు మరియు వసతి గృహాల్లో కాంట్రాక్ట్ వ్యవస్థను సంపన్న వర్గాలకు కట్టబెట్టేలా ఉన్న జీవో నెంబర్ 17ను తక్షణమే రద్దు చేయాలని భీమ్ వారియర్స్ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం వైరాలో నిర్వహించిన సమావేశంలో సంఘం అధ్యక్షులు ఉదయ్ వారియర్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ పేరుతో రాష్ట్ర స్థాయి టెండర్లను ప్రవేశపెట్టి, స్థానికంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక కాంట్రాక్టర్లను ఈ వ్యవస్థకు దూరం చేసే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు.





గతంలో బిల్లులు సకాలంలో రాకపోయినా, నష్టాలను భరిస్తూ విద్యార్థులను తమ బిడ్డల్లా భావించి సేవలందించిన చిన్న తరహా కాంట్రాక్టర్లకు ఈ కొత్త విధానం గొడ్డలిపెట్టుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి ఎంపిక కమిటీ తో సంబంధం లేకుండా సిండికేట్‌గా మారి టెండర్లను దక్కించుకునేలా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పాత టెండర్ విధానాన్ని పునరుద్ధరించాలని, లేనిపక్షంలో అన్ని వర్గాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేష్, జిల్లా నాయకులు కోట శ్రీకాంత్ వర్మ, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరా.. వంద మంది పోలీసులతో సమానం
### నేరాల నియంత్రణకు ప్రతి గ్రామంలో కెమెరాలు ఏర్పాటు చేయాలి -సర్పంచుల సమావేశంలో కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి

**ఎల్కతుర్తి/,మే 4,(ప్రజావినికిడి):::**సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు రక్షణ కవచాల్లా పనిచేస్తాయని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పెండింగ్ ఫైళ్లను పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని 20 గ్రామాల సర్పంచులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు భద్రతపై కూడా దృష్టి సారించాలని సూచించారు. రోడ్లు విశాలంగా మారడంతో వాహనాల వేగం పెరిగింది, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రతి



గ్రామంలో ప్రధాన కూడళ్లు, వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు, దాడులను 90 శాతం వరకు అరికట్టవచ్చు అని ఆయన వివరించారు. గ్రామాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సర్పంచులందరూ సమన్వయంతో కెమెరాల



ఏర్పాటుకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీఐ పులి రమేష్, ఎస్సై నరసింహారావుతో పాటు ఫోరం అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు, వీరనారాయణ గ్రామ సర్పంచ్ , వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపికి మరింత శక్తి!





,మే 4,(ప్రజావినికిడి):::
బెంగాల్,తమిళనాడు, కేరళం ప్రజలు మార్పు కోరుకున్నారు. ఈ మార్పు ఎక్కువగా బిజెపికే లాభిచింది. ముఖ్యంగా బెంగాల్, తమిళనాట పాలకుల అహంకారంపై ప్రజలు అంకుశం దింపారు. కేవలం కుటుంబ పాలనతో ప్రజలను విస్మరించిన మమత, స్టాలిన్‌లకు ప్రజలు గట్టి బుద్ధి చెప్పారు. బిజెపికి కొత్త శక్తిని ఇచ్చారు. దేశమంతా ఎన్నికల ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూసినా..అందరి దృష్టి కేవలం బెంగాల్‌పైనే ఉంది. బెంగాల్లో మమతా బెనర్జీని బిజెపి మట్టికరిపిస్తుందా లేదా అని ఎదురు చూశారు. అనుకున్నట్లుగానే, మోడీ, అమిత్ షా ద్వయం బెంగాల్లో కూడా పాగా వేశారు. అస్సాంలో పట్టు నిల్పుకున్నారు. కలకత్తా కాళీ కరుణించింది. బిజెపికి పగ్గాలు అప్పగించిది. ఇక డబుల్ ఇంజిన్ సర్కార్ అక్కడా మార్పు కోసం యత్నించ నుంది. దేశంలో నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతానికి జరిగిన ఎన్నికల ఫలితాలు మార్పును సూచించాయి. ఎగ్జిట్ పోల్స్‌కు భిన్నంగా ఫలితాలు వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్ ఖాతాలో మరో రాష్ట్రం పడగా, తమిళనాడులో టివికె పార్టీ తొలి ప్రయత్నంలోనే అధికారం దక్కించుకోబోతోంది. ఇక్కడ డిఎంకె మళ్లీ విజయం సాధిస్తుందన్న అంచనాలు తలకిందులయ్యాయి. కేరళంలో దశాబ్దం తరవాత కాంగ్రెస్ కూటమి అధికారం లోకి రాబోతోంది. ఇక అసోం, పాండిచ్చేరిలో బిజెపి అధికారం నిలుపుకుంది. మొత్తంగా బెంగాల్లో మమత, తమిళనాట స్టాలిన్‌ల అహంకారంపై ప్రజలు అంకుశం దింపారు. ఇది వారి స్వయంకృత ఓటమిగానే చూడాలి. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు కేరళం విజయం ఆ పార్టీకి ఊరటనిచ్చే అంశం. తమిళనాట పార్టీ పెట్టిన రెండేళ్లలోనే అధికారం చేపట్టబోతున్న విజయ్ ఓ రకంగా చరిత్ర సృష్టించారనే చెప్పాలి. నిరంకుశంగా పాలించడంతో పాటు కేవలం దక్షిణాది, హిందీ వ్యతిరకత ప్రదర్శించిన డిఎంకెకు ప్రజలు గుపాతం చెప్పారు. బెంగాల్లో మమతా బెనర్జీ ఏకపక్ష రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. బంగ్లాదేశ్‌కు సరిహద్దు రాష్ట్రంగా ఉన్న బెంగాల్లో అవినీతి, అధికార దురహంకారం పెచ్చుమీరాయి. 15 ఏళ్లపాటు రాజ్యమేలిన బెంగాల్లో మమతా బెనర్జీ రాష్ట్రాన్ని మాఫియా కోటగా తయారు చేసుకున్నారు. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేదు. ఓట్ల కోసం అక్ర చొరబాటుదారులను చేరదీశారు. వారికి ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు మంజూరయ్యాయి. బంగ్లా వసలదారుల పెత్తనంలో సొంత రాష్ట్రం ప్రజలు నలిగి పోయారు. పరాయి ప్రజలుగా మారారు. అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు నిత్యకృత్యం అయ్యాయి. ఇవన్నీ ఎదరించిన వారిని మట్టు పెట్టారు. దాడులు, విధ్వంస రచన సాగింది. అందుకే వీటిలో పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. వరుసగా నాలుగోసారి మమతా బెనర్జీ అధికారాన్ని అందుకుంటారా? లేకుంటే మమత పాలనకు బీజేపీ చరమ గీతం పాడనుందా? అంటూ ఈ రాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. దాదాపు 50 ఏళ్ల పాటు.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని రెండు పార్టీలే పాలించాయి. 34 సంవత్సరాలు జ్యోతిబసు నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్, ఆ తర్వాత తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని ఏలాయి. కానీ ఈ సారి పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ పాగా వేయడంతో అక్కడ కొత్త చరిత్ర లిఖితం కాబోతోంది. 2021లో జరిగిన ఎన్నికల్లో ఈ రెండు పార్టీల మధ్య తీవ్ర పోరు నడించింది. ఆ సమయంలో బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో మమతా బెనర్జీ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. దాదాపుగా ఐదేళ్లుగా అక్కడ బిజెపి వివిధ సమస్యలపై పోరాడుతూ వచ్చింది. అందుకు ఫలితం దక్కింది. బెంగాల్లో బిజెపి కాషాయ జెండా ఎగరేయడం ఓ చరిత్రగా చూడాలి. ఇకపోతే ఈ విజయం ఓ రకంగా మోడీ, అమిత్ షాల పట్టుదల, వ్యూహాత్మక రాజకీయాలకు నిదర్శనంగా చూడాలి. రాష్ట్రంలో గత మూడు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన టీఎంసీ నాలుగోసారి విజయంపై
ధీమాగా ఉన్నప్పటికీ ప్రజలు ఛీకొట్టారు. మరోవైపు బెంగాల్‌లో పాగా వేయాలని శక్తియుక్తులన్నీ ధారపోసిన బీజేపీ కూడా తనదే విజయం అనిచాటుకుంది. ప్రధాని మోడీ, అమిత్ షాలు ఇక విజయోత్సవాల్లో పాల్గొనడానికి వస్తామని చెప్పారు. ఎగ్జిట్‌పోల్స్‌లో ఎక్కువశాతం మాత్రం బీజేపీకే అనుకూలంగా వచ్చాయి. అయితే, తాము 200 పైచిలుకు స్థానాల్లో గెలవబోతున్నామని సీఎం మమత ప్రకటించారు. కానీ ఓటర్లు బిజెపికే పట్టం కట్టారు. ఇక కేరళ విషయానికి వస్తే ఎన్నికల అయిపోగానే ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ తన పేరు వెనుక సీఎం అనే పదాన్ని తొలగించు కున్నారు.. వృద్ధాప్యంతో పాటు పలు అవినీతి, కుంభకోణాల కారణంగా అనేక విమర్శలు ఎదుర్కొన్నారు. కేరళలో ఎల్‌డిఎఫ్ లేదా యూడిఎఫ్ అధికారం చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత పదేళ్లుగా సినరయ్ విజయ్ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. ప్రజలు మార్పు కోరుకోవడంతో యూడిఎఫ్‌కు మళ్లీ అధికారం దక్కడం ఖాయమయ్యింది. ఇక తమిళనాడు లో ఓట్ల లెక్కింపునకు ఒకరోజు ముందే రిసార్టు రాజకీయాలు మొదలయ్యాయి. ఈసారి రాష్ట్రంలో హంగ్ వస్తుందని.. తానే కింగ్ మేకర్ అవుతానన్న ధీమాతో ఉన్న టీవీకే అధ్యక్షుడు దళపతి విజయ్, తన ఎమ్మెల్యేలందరిని రిసార్టుకు తరలించే ఏర్పాట్లు చేసుకున్నారు. అనూహ్యంగా ఆయనే కింగ్ అయ్యారు. అయితే పూర్తి మెజార్టీకి దూరంలో ఉన్నారు. దీంతో ఇతర పార్టీలతో జట్టుకట్టక తప్పనిపరిస్థితి ఏర్పడింది. ఈక్రమంలో అన్న డిఎంకె కూడా రెండోస్థానంతో సత్తా చాటింది. ఎప్పుడూ ద్విముఖ పోరు జరిగే తమిళనాడులో ఈసారి త్రిముఖ పోరు సాగింది. దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను డీఎంకే లేదా అన్నాడీఎంకే పార్టీలే శాసిస్తుండగా.. వీటి మధ్యలోకి ఈసారి'తమిళ వెట్రి కళగం' (టీవీకే) పార్టీతో సినీనటుడు విజయ్ ప్రవేశించారు. సీఎం స్టాలిన్ నేతృత్వంలోని అధికార డీఎంకేదే ఈసారి కూడా అధికారమని మె జారిటీ ఎగ్జిట్‌పోల్ సర్వేలు ప్రకటించాయి. 'యాక్సిస్ మై ఇండియా' మాత్రం విజయ్ పార్టీ ఏకంగా 120 వరకు సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది. విజయ్ పార్టీ గెలవడంతో ఇప్పుడు తమిళనాడు లో సరికొత్త రాజకీయ శకం మొదలైనట్లే. మొత్తంగా ఫలితాలు బిజెపిలో ఆశావహ దృక్పథాన్ని నిలిపాయి. మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా కొంత తోడ్పడిందనే చెప్పాలి.

## నెల్లూరు జిల్లాలో మహానాడు

### మహానాడు కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### జిల్లా పర్యటనలో మంత్రి నారాయణ వెల్లడి



నెల్లూరు, ,మే 4,(ప్రజావినికిడి):::
తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది నిర్వహించే మహానాడును ఈ సారి నెల్లూరు జిల్లాలో నిర్వహిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ వెల్లడించారు. మహానాడును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మహానాడును ఇఫ్కోసెజ్‌లో నిర్వహించాలని నిర్ణయించామని చెప్పుకొచ్చారు. అక్కడ రెండు వేల ఎకరాల భూములు అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తున్నామని.. ఈ నెల 6వ తేదీన పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. రాష్ట్రం, ప్రజల భవిష్యత్తుకు సంబంధించి కీలక నిర్ణయాలను మహానాడులో తీసుకుంటామని.. ప్రజలకు పలు హామీలు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది మహానాడుకు రానున్నారని చెప్పుకొచ్చారు. ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి నారాయణ మరోసారి స్పష్టం చేశారు. ఈరోజు(సోమవారం) ఉదయం నెల్లూరు జిల్లాలోని దస్తగిరి నగర్‌లో రూ.1.43 కోట్లతో చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. సిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంపై గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం మోపి వెళ్లిందని... పరిశ్రమలు వెళ్లిపోయాయని.. రియల్ ఎస్టేట్ పడిపోయిందని విమర్శించారు. అప్పులు తీరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. సీఎం చంద్రబాబు అనుభవంతో ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోందని తెలిపారు. యువనేత లోకేశ్ పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారన్నారు. ఈ ఏడాది దేశంలో వచ్చిన పరిశ్రమల్లో 25 శాతం ఏపీకి వచ్చాయని తెలిపారు. పరిశ్రమలు వస్తే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుందని చెప్పుకొచ్చారు. 'మహానాడు ఎక్కడ పెట్టాలో చెప్పటానికి వైసీపీ నేతలు ఎవరు? మా పార్టీ అధినేత నిర్ణయిస్తారు' అని అన్నారు. వైసీపీ తీరు మార్చుకోకపోతే ఆ పదకొండు సీట్లు కూడా ఈసారి రావని.. జనం గుండు సున్నా పెడతారంటూ మంత్రి నారాయణ హెచ్చరించారు.

## తెలంగాణలోనూ ఇక బిజెపి ఖాయం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు



హైదరాబాద్,,మే 4,(ప్రజావినికిడి):::
): తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఇండియా కూటమికి బుద్ధి చెప్పారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఈ ఫలితాలను చూస్తే తెలంగాణలోనూ భాజపా అధికారంలోకి వస్తుందనేది స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. గత 33 ఏళ్లు కమ్యూనిస్టులు, 15 ఏళ్లు తృణమూల్ పాలించిన బెంగాల్ కోటలో భాజపా విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. అస్సాంలో మూడోసారి భాజపా కూటమి అధికారంలోకి వస్తోందన్నారు. కుటుంబ రహిత, అవినీతి రహిత పాలన అందించాం కాబట్టే.. అస్సాంలో మళ్లీ తమ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. ఉత్తరాది, దక్షిణాది వైషమ్యాలు సృష్టించిన ఇండియా కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. తమిళనాడులో అధికార డీఎంకే పార్టీ తుడిచి పెట్టుకుపోతుందన్నారు. కూకట్‌పల్లి నుంచి మైనార్టీలు భాజపాలో చేరారని.. ముస్లిం మహిళలు మోదీని పెద్దన్నగా భావిస్తున్నారన్నారు. మే 10న పరేడ్ మైదానంలో జరిగే బహిరంగ సభకు పెద్దఎత్తున జనం తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఒమన్‌లో చిక్కుకున్న ఏపీ మహిళ..

### సురక్షితంగా రప్పిస్తున్న ప్రభుత్వం



అమరావతి ,మే 4,(ప్రజావినికిడి):::
ఉపాధి కోసం ఒమన్ వెళ్లి, అక్కడ యజమాని వేధింపులకు గురై నిర్బంధంలో చిక్కుకున్న ఏపీకి చెందిన మహిళను రాష్ట్ర ప్రభుత్వం సురక్షితంగా వెనక్కి తీసుకొస్తోంది. అన్నమయ్య జిల్లా వాయల్పాడుకు చెందిన దుదేకుల షెహనాజ్, ప్రభుత్వ జోక్యంతో ఈ నెల 7న తిరిగి సొంతూరుకు రానున్నారు. ఏపీ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్‌ఆర్‌టీఎస్), డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయం ప్రత్యేక చొరవతో ఈ సమస్యకు ముగింపు పడింది. గత నవంబర్‌లో ఉపాధి కోసం మస్కట్ వెళ్లిన షెహనాజ్, అక్కడి పని నచ్చక తిరిగి రావాలనుకున్నారు. కానీ, యజమాని ఆమెను అనుమతించకుండా నిర్బంధించి, ఫోన్ లాక్కున్నారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన షెహనాజ్... "పవన్ కల్యాణ్ అన్న, నన్ను కాపాడండి. ఇక్కడ కొడుతున్నారు, తిండి, నీళ్లు కూడా ఇవ్వడం లేదు. నా ప్రాణాలకు ప్రమాదం ఉంది" అంటూ కన్నీటితో ఓ వీడియో సందేశాన్ని సోషల్ మీడియా ద్వారా పంపారు. ఈ వీడియో చూసి చలించిపోయిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆమెను వెంటనే వెనక్కి రప్పించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. దీంతో వారు తక్షణమే రంగంలోకి దిగి, షెహనాజ్ భర్త ద్వారా ఒమన్‌లోని ఏజెంట్‌తో మాట్లాడారు. అదే సమయంలో భారత విదేశాంగ శాఖ, మస్కట్‌లోని భారత రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపారు.
మరోవైపు షెహనాజ్ భర్త అబూబకర్ ఏపీఎన్‌ఆర్‌టీఎస్‌కు ఫిర్యాదు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా వేగంగా స్పందించింది. మస్కట్‌లోని భారత రాయబార కార్యాలయానికి లేఖ రాసింది. ప్రభుత్వ అధికారులు విడుదల చేసిన ప్రకటన ప్రకారం తొలుత ఏజెంట్ ఖర్చుల కింద రూ. 2 లక్షలు డిమాండ్ చేశారు. అయితే, స్థానిక పోలీసుల జోక్యంతో జరిగిన చర్చల తర్వాత ఏజెంట్ తన ఖర్చులతోనే షెహనాజ్‌ను ఆంధ్రప్రదేశ్‌కు పంపడానికి అంగీకరించారు.
ఈ ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందిస్తూ, వలస కార్మికుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. షెహనాజ్‌ను వెనక్కి తీసుకురావడంలో చొరవ చూపిన ఏపీఎన్‌ఆర్‌టీఎస్ అధికారులను ఆయన అభినందించారు.

## తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆగివున్న లారీని ఢీకొన్న అంబులెన్స్ -రోగి సహా నలుగురు దుర్మరణం




శ్రీకాళహస్తి, మే 4(జర్నలిస్ట్ వార్త):: తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని అంబులెన్స్ ఢీకొన్న ఘటనలో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. శ్రీకాళహస్తి సమీపంలోని ఊరందూరు హైవేపై ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాదంలో మరో ఇద్దరికి గాయాలు కాగా.. వారిని సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కోల్‌కతా నుంచి ఓ రోగిని చికిత్స నిమిత్తం బెంగళూరు అంబులెన్స్‌లో తరలిస్తుండగా.. ఓరందూరు వద్ద హైవే పక్కన నిలిపి ఉన్న లారీని వెనకనుంచి ఢీ కొట్టింది. అంబులెన్స్‌లో డ్రైవర్‌తో సహా ఆరుగురు ఉన్నట్లు తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నాయుడుపేట - రేణిగుంట జాతీయ రహదారిపై శ్రీకాళహస్తి మండలం ఊరందూరు వద్ద ఆగి ఉన్న లారీని అంబులెన్స్ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో అంబులెన్స్‌లో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోల్‌కతా నుంచి ఒక రోగిని మెరుగైన చికిత్స నిమిత్తం బెంగళూరులోని ఓ ఆస్పత్రికి అంబులెన్స్‌లో తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. జాతీయ రహదారిపై అప్పటికే నిలిపి ఉంచిన లారీని అంబులెన్స్ వెనుక నుంచి వచ్చి బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వేగానికి అంబులెన్స్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో అంబులెన్స్‌లో ఉన్న రోగితో పాటు ఆయనకు సహాయకులుగా ఉన్న మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా పశ్చిమ బెంగాల్‌కు చెందిన వారని ప్రాథమిక సమాచారం. వీరి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. డ్రైవర్ నిద్రమత్తు వల్లే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. అంబులెన్స్ డ్రైవర్ తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు స్పందించి డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి
విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న శ్రీకాళహస్తి పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రమాదానికి గురైన వాహనాలను తొలగించారు.

# వన్డే ప్రపంచకప్ టీమ్ నుంచి పంత్ ఔట్!



ఈ ఏడాది ప్రారంభంలో టీమ్ఇండియా చివరిసారిగా న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడింది. ఆ సిరీస్‌లో రిషబ్ పంత్‌ను జట్టులోకి తీసుకున్నారు. కానీ పక్కటెముకల గాయం కారణంగా సిరీస్ ప్రారంభానికి ముందే అతను వైదొలగాల్సి వచ్చింది. అయితే ప్రస్తుతం వన్డే జట్టు నుంచి రిషభ్ పంత్ తన స్థానాన్ని కోల్పోయే పరిస్థితి కనిపిస్తోంది. అతని స్థానంలో సంజూ శాంసన్ లేదా ధ్రువ్ జురెల్‌ను వికెట్ కీపర్‌గా పరిశీలించే అవకాశం ఉంది. ప్రస్తుతం జరుగుతోన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో పంత్ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న క్రమంలో సంజూ శాంసన్ బ్యాటర్‌గా వికెట్ కీపర్‌గా రాణిస్తున్నాడు. ఇదే సీజన్‌లో రెండు సార్లు సెంచరీలు చేసిన శాంసన్.. చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ధోనీ తర్వాత ప్రధాన కీపర్‌గా తన స్థానాన్ని పదిల పరుచుకున్నాడు. భారత్ చివరిసారిగా జనవరిలో న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడింది. ఆ సిరీస్‌లో పంత్‌ను జట్టులోకి తీసుకున్నారు, కానీ పక్కటెముకల గాయం కారణంగా సిరీస్ ప్రారంభానికి ముందే అతను వైదొలగాల్సి వచ్చింది, అతని స్థానంలో జూరెల్‌ను ఎంపిక చేశారు. పంత్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తూ పంత్ ఇప్పుడు మరోసారి ఎంట్రీ ఇచ్చింది. అయితే, అతను ఎనిమిది ఇన్నింగ్స్‌లలో 145.79 స్ట్రైక్ రేట్‌తో కేవలం 189 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇప్పటి వరకు ఒక్క హాఫ్ సెంచరీ కూడా నమోదు కాకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున శాంసన్ ప్రదర్శనలతో సెలెక్టర్లను ఆకట్టుకున్నాడు. అతను ఎనిమిది మ్యాచ్‌లలో రెండు సెంచరీలతో సహా 304 పరుగులు చేశాడు. టీ20 ప్రపంచ కప్‌లో భారత్ విజయం సాధించడంతో అతని అద్భుతమైన ఫామ్ కొనసాగింది. ఇటీవలే జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో అతను 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా ఎంపికయ్యాడు. మరోవైపు రిషబ్ పంత్ తన చివరి వన్డేను ఆగస్టు 2024లో ఆడాడు. అతను ఈ ఫార్మాట్‌లో 27 ఇన్నింగ్స్‌లలో 33.50 సగటుతో 871 పరుగులు రాబట్టాడు. ఇందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇదిలా ఉండగా.. శాంసన్ 16 వన్డేలు ఆడి, ఒక సెంచరీ, ఆరు హాఫ్ సెంచరీలతో సహా 56.66 అద్భుతమైన సగటుతో 510 పరుగులు సాధించాడు. అతను ఆడిన చివరి వన్డే డిసెంబర్ 2023లో దక్షిణాఫ్రికా పర్యటనలో జరిగింది. అక్కడ అతను 78 పరుగుల విజయంతో పాటు 114 బంతుల్లో 108 పరుగులు చేశాడు.

# టీ-20 వరల్డ్ కప్ జట్టుకు శ్రీచరణి ఎంపిక



యువ క్రికెటర్ శ్రీచరణి టీ-20 వరల్డ్ కప్ జట్టుకు ఎంపికైంది. ఈ ఏడాది జూన్ 12 నుంచి ఇంగ్లండ్‌లో మహిళల టీ-20 ప్రపంచకప్ జరగనుంది. కడప జిల్లా వీఎన్‌పల్లె మండలం ఎర్రమల్లపల్లె గ్రామానికి చెందిన శ్రీచరణి గతేడాది ఉమెన్స్ వరల్డ్‌కప్‌లో భారత మహిళా జట్టు తరఫున అన్ని మ్యాచ్‌ల్లో ప్రతిభ కనబరచింది. కీలక సమయాల్లో ప్రత్యర్థుల వికెట్లు కూల్చడంతో పాటు పరుగులివ్వకుండా కట్టడి చేసి కోట్లాది అభిమానులను సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఉమెన్స్ టీ-20 వరల్డ్ కప్‌కు జట్టులో మళ్లీ చోటు దక్కించుకోవడంపై జిల్లా క్రికెట్ అసోసియేషన్‌తో పాటు జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారత జట్టులో స్థానం దక్కించుకోవడం చాలా మంది కలగా భావిస్తుంటారు. అలాంటిది ఏకంగా ప్రపంచకప్ బరిలో దిగే అవకాశం వస్తే ఎలా ఉంటుందో కదూ! అందులోనూ అరంగేట్రం చేసిన కొన్ని నెలలకే ఈ అవకాశాన్ని దక్కించుకుంది తెలుగమ్మాయి నల్లపురెడ్డి శ్రీచరణి. వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకున్న ఈ స్పిన్నర్ భారత మహిళా జట్టు తొలిసారిగా వరల్డ్ కప్ గెలవడంలో కీలకపాత్ర పోషించింది. కడపకు చెందిన 21 ఏళ్ల శ్రీచరణి మొదట బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో క్రీడాకారిణి. క్రికెట్ ఆటకు ఉన్న క్రేజ్ కాస్త ఆమెను ఇటు వైపు ఆకర్షించింది. ఫాస్ట్ బౌలర్‌గా కెరీర్ ఆరంభించిన శ్రీచరణి అందులో సఫలం కాకపోవడంతో స్పిన్నర్‌గా తనను తాను తీర్చిదిద్దుకుంది. దేశవాళీ పోటీల్లో బంతిని గిరగిరా తిప్పుతూ స్థిరంగా రాణించింది. ఈ నేపథ్యంలో గతేడాది మహిళా ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ శ్రీచరణికి రూ.55 లక్షలు పెట్టి దక్కించుకుంది. ఈ ఏడాది మార్చిలో సీనియర్ మహిళల టోర్నీలో భారత్-బి జట్టు తరఫున ఆడినప్పటికీ జాతీయ జట్టుకు ఆడే అవకాశం త్వరగా దక్కడం తన ప్రతిభకు నిదర్శనం అని చెప్పుకోవచ్చు. లెఫ్ట్ ఆర్మ్ బౌలర్ కావడం, ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ రాణిస్తుండడంతో భారత్ సీనియర్ జట్టు నుంచి ఆహ్వానం అందుకుని శ్రీలంకపై అరంగేట్రం చేసింది. ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోవడం మామూలు విషయం కాదని సీనియర్లు చెప్తుంటారు. ఎంతో మంది సీనియర్లు, కొత్త ప్లేయర్లు రేసులో ఉండడంతో కొత్తగా వచ్చిన శ్రీచరణికి అవకాశం దక్కుతుందని ఎవరూ ఊహించలేదు. సెలక్టర్లు అనుభవం కన్నా నైపుణ్యానికి ప్రాధాన్యం ఇవ్వడంతో కల నెరవేరింది. తొలిసారిగా ఆడిన అంతర్జాతీయ మ్యాచ్‌లో ఈ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీలంక పిచ్‌లపై పట్టు సాధించింది. అత్యధిక వికెట్లు పడగొట్టకున్నా సెలెక్టర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ కీలకంగా మారింది. వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్లో ఆ జట్టు బ్యాటర్లను కట్టడి చేయడంలో శ్రీచరణి కీలక పాత్ర పోషించింది. బ్యాటర్ల కదలికలను పసిగట్టడం, ప్రతి బంతినీ వైవిధ్యంగా విసరడం శ్రీచరణి ప్రత్యేకత. వ్యూహాత్మకంగా బంతి వేగాన్ని తగ్గించడంతో పాటు ఒక బంతిని స్పిన్ చేసి మరొక బంతిని నేరుగా వేయడం ద్వారా ప్రత్యర్థులను ఆత్మరక్షణలో పడేసేది. ఇప్పటిదాకా 17 వన్డేల్లో 22 వికెట్లు పడగొట్టిన శ్రీచరణి ప్రపంచకప్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో దీప్తిశర్మ తర్వాత రెండో స్థానం దక్కించుకుంది. వరల్డ్ కప్‌లో 9 మ్యాచ్‌ల్లో 14 వికెట్లు తీసిన చరణి ఇదే జోరు కొనసాగిస్తే భారత్‌కు మరిన్ని విజయాలు అందించడం ఖాయం అని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# బ్యాటింగ్ వైఫల్యంతో సన్‌కు ఓటమి..



సొంతగడ్డపై డబుల్ హ్యాట్రిక్ విజయాలు సాధించాలని ఉవ్విళ్లూరిన సన్ రైజర్స్ కు భంగపాటు ఎదురైంది. ఆదివారం డబుల్ హెడర్ లో భాగంగా కోల్ కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ లో - వికెట్లతో పరాజయం పాలైంది. అంతకుముందు టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ 19 ఓవర్లలోనే 165 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ సూపర్బ్ ఫిఫ్టీ (28 బంతుల్లో 61, 9 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. వరణ్ చక్రవర్తికి మూడు వికెట్లు దక్కాయి. అనంతరం కేకేఆర్ టార్గెట్ ను ఈజీగా ఛేజ్ చేసింది. కేవలం 18.2 ఓవర్లలో 3వికెట్లకు 169 పరుగులు చేసి గెలుపొందింది. వన్ డౌన్ బ్యాటర్ అంగ్ క్రిష్ రఘువంశీ స్టన్నింగ్ ఫిఫ్టీ (47 బంతుల్లో 59, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. కమిన్స్, శివాంగ్, సాఖిబ్ హుస్సేన్ కు తలో వికెట్ దక్కింది. ఈ విజయంతో కోల్ కతా తన ప్లే ఆఫ్ అవకాశాలను సజీవంగానే ఉంచుకుంది. మరోవైపు ఈ మ్యాచ్ లో గెలిస్తే టేబుల్ టాపర్ అయ్యే సువర్ణావకాశాన్ని సన్ చేజార్చుకుంది. ఓ మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన కేకేఆర్ కు ఓపెనర్లు ఫిన్ అలెన్ (13 బంతుల్లో 29, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), కెప్టెన్ అజింక్య రహానే (36 బంతుల్లో 43, 4 ఫోర్లు, 1 సిక్సర్) అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. ముఖ్యంగా మళ్లీ జట్టులోకి వచ్చిన ఫిన్.. ఆరంభ ఓవర్ నుంచి సిక్సర్లతో రెచ్చిపోయాడు. తక్కువ సమయమే గడిపినా కానీ ఇంపాక్ట్ వేశాడు. ఎట్టకేలకు అతడిని కమిన్స్ పెవిలియన్ కు పంపాడు. ఆ తర్వాత రఘువంశీతో కలిసి ఇన్నింగ్స్ ను రహానే ముందుకు నడిపించాడు. వీరిద్దరూ సాధికారికంగా ఆడటంతో స్కోరు బోర్డు పరుగులెత్తింది. పవర్ ప్లేలో 71 పరుగులను పిండుకుంది. రఘువంశీ-రహానే ఇద్దరు కలిసి, ఆతిథ్య బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని, మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరిద్దరూ వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు కొడుతూ స్కోరును నడిపించారు. ఈక్రమంలో అర్ధ సెంచరీకి చేరువైన రహానేను సాఖిబ్ హుస్సేన్ బోల్తా కొట్టించాడు. దీంతో 84 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత రింకూ సింగ్ (22 నాటౌట్) తో కలిసి ఇన్నింగ్స్ ను నడిపించే ప్రయత్నం చేశాడు రఘువంశీ. ఈక్రమంలో 39 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత రఘువంశీ ఔటైనా.. రింకూ, కామెరూన్ గ్రీన్ (3 నాటౌట్) తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు.


# రీ-ఎంట్రీ ధోనీ నిర్ణయంపైనే ఉంది

## • సీఎస్కే యాజమాన్యం స్పష్టత




ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశకు చేరుకుంటున్నా సీఎస్కే అభిమానులు మాత్రం తమ ఆరాధ్య దైవం ఎంఎస్ ధోనీ స్టేడియంలోకి ఎప్పుడు వస్తాడా అని వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ సీజన్ ప్రారంభంలోనే పిక్క కండరాల గాయం బారిన పడిన ఎంఎస్ ధోనీ.. ఇప్పటివరకు సీఎస్కే ఆడిన 9 మ్యాచ్‌లలో ఒక్కటి కూడా ఆడలేదు. అయితే తాజాగా ఆయన ఫిట్‌నెస్‌పై సీఎస్కే యాజమాన్యానికి చెందిన ఓ ఉన్నతస్థాయి ప్రతినిధి కీలక విషయాలను వెల్లడించారు. ధోనీ ప్రస్తుతం నెట్స్‌లో వికెట్ కీపింగ్, బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూ తన పనిభారాన్ని పెంచుకుంటున్నారని జట్టు యాజమాన్యం పేర్కొంది. "ధోనీ తన రీ-ఎంట్రీ కోసం చాలా కష్టపడుతున్నారు. ఆయన శిక్షణపై పూర్తి దృష్టి సారించారు. అయితే ఆయన ఎప్పుడు మ్యాచ్ ఆడతారనేది మాత్రం ఎవరికీ తెలియదు. అది పూర్తిగా ధోనీ తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది" అని సీఎస్కే ప్రతినిధి స్పష్టం చేశారు. ఫ్రాంచైజీ యజమాన్యం కూడా ధోనీపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావడం లేదని.. ఆయన సిద్ధంగా ఉన్నానని చెబితేనే బరిలోకి దిగుతారని సమాచారం. ఈ సీజన్‌లో ధోనీ లేకపోవడం సీఎస్కే ప్రదర్శనపై స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చెన్నై జట్టు 9 మ్యాచ్‌ల్లో కేవలం 4 విజయాలతో ఆరో స్థానంలో ఉంది. ధోనీ లేని మిడిలార్డర్ తడబడుతుండటంతో ప్లేఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. జట్టుకు వెన్నెముకగా ఉండే ధోనీ గైర్హాజరీతో పాటు ఆయుష్ మాత్రే, ఖలీల్ అహ్మద్, నాథన్ ఎల్లిస్ వంటి కీలక ఆటగాళ్లు గాయాల పాలుకావడం జట్టును మరింత కష్టాల్లోకి నెట్టింది. మే 5న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో సీఎస్కే తన తదుపరి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లోనైనా ధోనీ మైదానంలోకి అడుగుపెడతారో లేదో చూడాలి. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో చెన్నైకి 5 టైటిళ్లు అందించి, 10 సార్లు ఫైనల్ చేర్చిన ధోనీని ఈ సీజన్‌లో కనీసం ఒక్కసారైనా పసుపు రంగు జెర్సీలో చూడాలని అభిమానులు కోరుకుంటున్నారు. మ్యాచ్ రోజు టాస్ సమయంలోనే దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఐపీఎల్‌లో 'గర్ల్‌ఫ్రెండ్ కల్చర్'పై బీసీసీఐ ఆగ్రహం



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో కొందరు ఆటగాళ్లు తమ గర్ల్ ఫ్రెండ్స్‌తో తిరుగుతూ కనిపిస్తున్న ఫోటోలు, వీడియోలు తీవ్ర దుమారానికి దారితీస్తున్నాయి. ఈ విషయంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్లేయర్స్ అంతా తమ ప్రియురాళ్లతో కలిసి టీమ్ బస్సుల్లో ప్రయాణిస్తూ, హోటళ్లలో బస చేస్తూ తరచుగా కనిపించడమే ఇందుకు కారణం. ఈ నేపథ్యంలో బీసీసీఐ చర్చలు జరిపి ఓ కీలక నిర్ణయం తీసుకోవాలని ఆలోచిస్తుందని తెలిసింది. హార్దిక్ పాండ్య, యశస్వి జైస్వాల్, ఇషాన్ కిషన్, అర్ష్‌దీప్ సింగ్ వంటి పలువురు ఆటగాళ్లు తమ స్నేహితురాళ్లతో కలిసి ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో తిరుగుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వ్యవహారం బీసీసీఐ దృష్టికి చేరడంతో వెంటనే చర్యలపై చర్చ మొదలైనట్లు తెలుస్తోంది. బీసీసీఐ పాలసీ ప్రకారం ఆటగాళ్లతో కలిసి ప్రయాణించడానికి, హోటళ్లలో బస చేయడానికి కేవలం భార్యలు, కుటుంబ సభ్యులకు మాత్రమే అనుమతి ఉంటుంది. అయితే, 'అఫీషియల్ గర్ల్‌ఫ్రెండ్'(అధికారికంగా ప్రకటించిన) అనే పేరుతో కొందరు అనుమతులు పొందుతున్నారన్న వార్తలు బోర్డును ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. అసలు ఇలాంటి నిబంధన ఎక్కడి నుంచి వచ్చిందనే అంశంపై బీసీసీఐలోనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే కొంతమంది ఆటగాళ్ల భాగస్వాములు సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లుయెన్సర్లుగా ఉండటం కూడా వివాదానికి దారితీసింది. వారు గతంలో బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినట్లు వచ్చిన ఆరోపణలు బీసీసీఐకి మరింత చిక్కులు తెచ్చాయి. ఇది యాంటీ కరప్షన్ యూనిట్‌కు కూడా ఆందోళన కలిగిస్తున్న అంశంగా మారింది. ఇదే సమయంలో కొందరు ఆటగాళ్లు తమ పార్ట్‌నర్స్‌తో వ్యక్తిగత విభేదాలకు దిగినట్లు, పోలీస్ ఫిర్యాదుల వరకూ వెళ్లినట్లు సమాచారం. ఈ పరిణామాలు ఐపీఎల్‌తో పాటు బీసీసీఐ ప్రతిష్ఠపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. "ఇప్పుడే ఈ సంస్కృతికి అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో ఇది మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. జట్టు బస్సుల్లో కూడా ఆటగాళ్లు తమ గర్ల్‌ఫ్రెండ్స్ కోసం వేచి ఉండే ఘటనలు గమనించాం. ఇలాంటి అంశాలపై సమగ్ర విచారణ అవసరం" అని బీసీసీఐకి చెందిన ఒక అధికారి పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై బీసీసీఐ త్వరలోనే సమగ్ర విచారణ చేపట్టే అవకాశముందని సమాచారం. నిబంధనలు ఉల్లంఘించిన ఆటగాళ్లపై కఠిన చర్యలు తీసుకునే దిశగా బోర్డు ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఐపీఎల్‌లో ఆటగాళ్ల ప్రవర్తన మరోసారి చర్చనీయాంశంగా మారగా, బీసీసీఐ తీసుకునే నిర్ణయాలు ఇప్పుడు కీలకంగా మారాయి. ఇదిలా ఉండగా ఐపీఎల్ సీజన్ ప్రారంభమవగానే వాటితో పాటు వివిధ రకాల స్కామ్‌లు కూడా మొదలవుతాయి. అందులో భాగంగా కొత్తగా ఐపీఎల్ టికెట్ల పేరుతో ఓ మోసం బయటపడింది. కొందరు మోసగాళ్లు ప్రముఖుల పేర్లతో ఫోన్ కాల్స్, నకిలీ అధికారిక లేఖలను ఉపయోగించి ఐపీఎల్ టికెట్లను సంపాదిస్తున్నారు. ఈ మేరకు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పోలీసులు ఆ మోసాన్ని బట్టబయలు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉప్పల్ స్టేడియంలో టికెట్ల కోసం అశోక్ అనే వ్యక్తి, మరో ఇద్దరితో కలిసి తాము న్యాయమూర్తులు, ఉన్నతాధికారులమంటూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కార్యవర్గ సభ్యులకు ఫోన్ కాల్స్ చేశారు.

# జైహనుమాన్‌లో అక్షయ్ ఖన్నా ?



టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌ను హాలీవుడ్ రేంజ్‌లో విస్తరిస్తున్నారు. ప్రస్తుతం అందరి కళ్లు ఆయన ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న 'జై హనుమాన్'పైనే ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ సినిమాలో ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్‌కు సంబంధించి ఇప్పుడు ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సీనియర్ నటుడు అక్షయ్ ఖన్నా నటనకు ఫిదా అయిన ప్రశాంత్ వర్మ, ఆయనను 'జై హనుమాన్' ప్రాజెక్టులోకి కూడా ఆహ్వానించినట్లు సమాచారం. ఇప్పటికే ప్రశాంత్ వర్మ యూనివర్స్‌లోని 'మహాకాళి' చిత్రంలో అక్షయ్ ఖన్నా 'శుక్రాచార్యుడి' గా కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. అక్షయ్ ఖన్నా పోషించబోయే పాత్రపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 'మహాకాళి'లో ఆయన చేస్తున్న శుక్రాచార్యుడి పాత్రకు, 'జై హనుమాన్'లోని పాత్రకు ఏమైనా లింక్ ఉంటుందా? లేక ఇది సరికొత్త పాత్రనా? అన్నది మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రశాంత్ వర్మ తన యూనివర్స్‌లోని పాత్రలను ఒకదానితో ఒకటి అనుసంధానించడంలో దిట్ట కాబట్టి, అక్షయ్ ఖన్నా ఎంట్రీ ఈ సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్తోంది. కేవలం బాలీవుడ్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొనే కాకుండా, పాత్రకు ఉన్న వెయిటేజ్ కారణంగానే ఆయనను ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. క 'జై హనుమాన్'లో కన్నడ స్టార్, 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి లీడ్ రోల్ హనుమంతుడుగా చేస్తున్న విషయం తెలిసిందే. రిషబ్ శెట్టి లాంటి పవర్‌ఫుల్ పర్ఫార్మర్‌కు తోడు అక్షయ్ ఖన్నా వంటి వెర్సటైల్ యాక్టర్ తోడవ్వడం సినిమాకు పెద్ద అసెట్ కానుంది. ప్రశాంత్ వర్మ విజన్ ప్రకారం, ఈ యూనివర్స్‌లో ప్రతి పాత్రకు ఒక ప్రాముఖ్యత ఉంటుంది, కాబట్టి అక్షయ్ ఖన్నా రోల్ కూడా కథను మలుపు తిప్పేలా ఉంటుందని టాక్. మొత్తానికి ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌ను పాన్-ఇండియా లెవల్‌లో స్టాం÷-రగ్‌గా బిల్డ్ చేస్తున్న తీరు చూస్తుంటే, బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం ఖాయమనిపిస్తోంది. 'జై హనుమాన్'లో అక్షయ్ ఖన్నా రోల్‌కు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

--------------------

# సొంత కథతో సిద్ధం అవుతున్న రామ్



దేవదాసుతో వెండితెరకు పరిచయమైన రామ్ తన ఎనర్జీతో, డ్యాన్స్‌తో, యాక్టింగ్‌తో టాలీవుడ్‌ను ఊపేశాడు. లవర్ బాయ్‌గా అమ్మాయిల మనసు గెలిచిన రామ్, ఇస్మార్ట్ శంకర్ తో మాస్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. కానీ, గడిచిన కొంతకాలంగా రామ్ కెరీర్ ఒక విచిత్రమైన సందిగ్ధంలో పడింది. వరుస ఫ్లాపులు.. అంచనాలు తప్పిన లెక్కలు. ఇప్పుడు వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు రామ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు ఫిల్మ్ నగర్ టాక్. రామ్ కెరీర్‌ను ఒకసారి గమనిస్తే.. అటు క్లాస్ సినిమాలతో పాటు, మాస్ సినిమాలతోనూ సత్తా చాటుకున్నారు. ఇక కరోనా కు ముందు వచ్చిన ఇస్మార్ట్ శంకర్ రామ్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ మైల్‌స్టోన్‌గా నిలిచింది. పూరీ జగన్నాథ్ మార్క్ మేనరిజమ్స్‌తో రామ్ ఊరమాస్ అవతారంలో అదరగొట్టాడు. కానీ ఆ తర్వాత వచ్చిన రెడ్, ది వారియర్, స్కంద, చివరకు డబుల్ ఇస్మార్ట్ కూడా ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయలేకపోయాయి. రీసెంట్ మూవీ ఆంధ్రా కింగ్ కథ పరంగా బాగుందని ప్రశంసలు దక్కించుకున్నా, కమర్షియల్‌గా రామ్‌కు కావాల్సిన పెద్ద బ్రేక్ ఇవ్వలేకపోయింది. దీంతో రామ్ తన కెరీర్ పట్ల పూర్తిస్థాయి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఒక హీరో వరుస ఫ్లాపుల్లో ఉంటే కొత్త దర్శకుల కోసం వెతుకుతారు. కానీ రామ్ ఆలోచన డిఫరెంట్‌గా ఉంది. తన బలాలు ఏంటి? బలహీనతలు ఏంటి? అనేది ఒక నటుడిగా తనకన్నా బాగా ఇంకెవరికి తెలుస్తుంది అనుకున్నాడట. అందుకే తన తదుపరి సినిమాకు తానే కథను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. మొదట కథ ఇచ్చి వేరే దర్శకుడితో చేయిద్దాం అనుకున్నా, చివరి నిమిషంలో మనసు మార్చుకుని మెగాఫోన్ పట్టాలని డిసైడ్ అయ్యాడట. సినిమాల ఎంపికలోనూ, మేకింగ్ ప్రాసెస్‌లోనూ రామ్ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు. ఇప్పుడు అదే అనుభవంతో తన సొంత బ్యానర్ స్రవంతి మూవీస్ లో ఈ భారీ ప్రాజెక్టును తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో అడవి శేష్, విశ్వక్ సేన్, సిద్ధు జొన్నలగడ్డ వంటి యంగ్ హీరోస్ తమ సొంత కథలతో సక్సెస్ అవుతున్నారు. ఇప్పుడు రామ్ కూడా అదే బాటలో ప్రయాణించి తన ఫేట్‌ను మార్చుకోవాలని చూస్తున్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న త్రిష


సీనియర్ హీరోయిన్ త్రిష కృష్ణన్ సోమవారం ఉదయం తిరుమల శ్రీవారి సేవలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంది. సాధారణంగా సెలబ్రిటీలు తిరుమలకు వెళ్లడం కొత్తేమీ కాదు. అయితే ఈసారి త్రిష పర్యటన ప్రత్యేకంగా మారడానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి ఆమె పుట్టినరోజు కావడం, మరొకటి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇదే రోజున వెలువడటం. తిరుమలలో త్రిష దర్శనానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చినట్లు కొందరు భావిస్తుండగా, మరికొందరు దీని వెనుక రాజకీయ కోణం కూడా ఉందని అంటున్నారు. ఇటీవల తమిళనాడు రాజకీయాల్లోకి అడుగుపెట్టిన స్టార్ హీరో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఈ ఎన్నికల్లో పోటీ చేసింది. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్‌లో ఈ పార్టీకి అనుకూల ఫలితాలు రావచ్చన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో విజయ్ పార్టీ విజయాన్ని కోరుకుంటూ త్రిష తిరుమలకు వచ్చిందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఇక గత కొంతకాలంగా విజయ్, త్రిష మధ్య వ్యక్తిగత సంబంధంపై కూడా రూమర్లు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల మధ్య త్రిష ఈ సమయంలో తిరుమల రావడం మరింత చర్చనీయాంశంగా మారింది. అయితే మరోవైపు, ఇది పూర్తిగా వ్యక్తిగత ఆధ్యాత్మిక పర్యటన మాత్రమేనని కొందరు అభిప్రాయ పడుతున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా శ్రీవారిని దర్శించుకోవడం కోసం త్రిష తిరుమలకు వచ్చిందని, ఇందులో ఇతర అర్థాలు వెతకాల్సిన అవసరం లేదని అంటున్నారు. మొత్తానికి తమిళనాడు ఎన్నికల ఫలితాల ఉత్కంఠ మధ్య త్రిష తిరుమల పర్యటన ట్రెండింగ్ టాపిక్‌గా మారింది. ఇక విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఈ ఎన్నికల్లో ఎలా ప్రదర్శన చేస్తుందో మరికొన్ని గంటల్లో స్పష్టత

# కల్కి-2 షూటింగ్‌లో ప్రభాస్ చేరిక


ప్రభాస్ అభిమానులతో, సైన్స్ ఫిక్షన్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి 'కల్కి 2898 -2' ఫ్రాంచైజీ. ఇప్పటికే ఫస్ట్ పార్ట్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రభాస్-నాగ్ అశ్విన్ టీం ఇక సీక్వెల్‌తో ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ఇప్పటికే అమితాబ్ బచ్చన్ షూట్‌లో పాల్గొన్నట్టు ఆసక్తికర అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. హీరో ప్రభాస్ కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడట. ఎక్కువగా నైట్ షూట్స్ ఉండనుండగా.. కొన్ని రోజులపాటు ఈ షెడ్యూల్‌లో పాల్గొనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రభాస్ షూట్‌కు సంబంధించి మేకర్స్ ఏమైనా అప్‌డేట్స్ అందిస్తారేమో చూడాలి. కాగా ఫస్ట్ పార్ట్‌లో దీపికా పదుకొనే పోషించిన సుమతి పాత్ర కోసం సీక్వెల్‌లో ఇంకా ఏ నటిని ÷నైల్ చేయలేదు మేకర్స్. కమల్ హాసన్‌తోపాటు పలువురు కీలక నటీనటులు సీక్వెల్‌లో కనిపించబోతున్నట్టు తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి అప్‌డేట్ రావాల్సి ఉంది. భారీ విజువల్ వండర్‌గా మారిన 'కల్కి'లో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి లీడ్‌యాక్టర్లు నటించడంతో ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. భారీ విఎఫ్ఎక్స్, యూనిక్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఫస్ట్ పార్ట్‌ను తెరకెక్కించిన వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ ఈ చిత్రాన్నినిర్మించనున్నారు.




# కెనడా షోలో దిల్జీత్‌కు ఖలిస్థానీ సెగ.. ప్రదర్శన ఆపి స్ట్రాంగ్ వార్నింగ్



ప్రముఖ పంజాబీ గాయకుడు, నటుడు దిల్జీత్ దోసాంజ్‌కు కెనడాలో చేదు అనుభవం ఎదురైంది. తన 'ఆరా టూర్'లో భాగంగా కెనడాలోని కాల్గరీలో నిర్వహిస్తున్న సంగీత కచేరీలో కొందరు ప్రేక్షకులు ఖలిస్థాన్ అనుకూల జెండాలు ప్రదర్శించడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రదర్శనను మధ్యలోనే ఆపి, జెండాలు ఊపుతున్న వారిని ఉద్దేశించి ఘాటుగా స్పందించాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.షో జరుగుతుండగా కొందరు ఖలిస్థాన్ జెండాలు ఊపడం గమనించిన దిల్జీత్ వెంటనే పాట ఆపేశాడు. నిర్వాహకులను పిలిచి, ఆ వ్యక్తులను వేదిక నుంచి బయటకు పంపాలని ఆదేశించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తనపై వస్తున్న విమర్శలకు సమాధానమిచ్చాడు. "నేను ఏ వేదికపైకి వెళ్లినా పంజాబ్ గురించి, దాని సమస్యల గురించే మాట్లాడతాను. గతేడాది 'కౌన్ బనేగా కరోడ్‌పతి' (కేబీసీ) షోకు వెళ్ళింది కూడా పంజాబ్ కోసమే. జాతీయ మీడియా పంజాబ్ గురించి మాట్లాడటం లేదంటారు, అందుకే నేను అక్కడికి వెళ్లి పంజాబ్ సమస్యలను ప్రస్తావించాను" అని స్పష్టం చేశాడు.



# ఆదిత్యరాయ్‌తో డేటింగ్‌లో సుతారియా

బాలీవుడ్ లో ఇప్పుడు సినిమాల కంటే స్టార్ల వ్యక్తిగత జీవితాల చుట్టూనే ఎక్కువగా వార్తలు నడుస్తున్నాయి. మరీ ముఖ్యంగా హీరోహీరోయిన్ల డేటింగ్‌కు సంబంధించి, ఏ చిన్న టాపిక్ వచ్చినా.. అది సెన్సేషన్‌గా మారుతోంది. గతంలో ఇలాంటి డేటింగ్ వ్యవహారాల అనంతరం సెలబ్రిటీలు కొందరు మ్యారేజ్ చేసుకున్న వారు కూడా ఉన్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఇలాంటి విషయాలు కామన్‌గా మారిపోరాయి. ఇప్పుడీ కామన్ పాయింట్‌లోకి మరో కొత్త జంట వచ్చి చేరారు. 'ఆషికీ2', 'ఓకే జాను' చిత్రాల ఫేమ్ ఆదిత్య రాయ్ కపూర్.. 'తడప్', 'హీరోపంతి 2' ఫేమ్ తారా సుతారియా డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియా సర్కిల్స్‌లో వార్తలు సెన్సేషన్‌గా మారాయి. బాలీవుడ్‌లోని ప్రధాన మీడియా సంస్థలు వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని అధికారికంగా ధృవీకరించడంతో.. సోషల్ మీడియాలో వారిద్దరి గురించే డిస్కషన్ నడుస్తోంది. ఇటీవల జరిగిన పలు సినీ వేడుకలు, ప్రైవేట్ పార్టీల్లో వీరిద్దరూ జంటగా కనిపించడంతో అభిమానులకు ముందే అనుమానం వచ్చింది. కొన్నిరోజులుగా వీరి రిలేషన్‌పై వార్తలైతే వినిపిస్తున్నాయి కానీ, అధికారికంగా ఎక్కడా రివీల్ కాలేదు. ఇప్పుడు ప్రధాన మీడియా సంస్థలే కన్ఫర్మ్ చేయడంతో.. ఇద్దరి మధ్య రిలేషన్ నిజమే అనేలా ఫ్యాన్స్ కూడా ఫిక్స్ అవుతున్నారు. ఇద్దరు నటులు తమ వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచినప్పటికీ, వరుసగా జంటగా కనిపిస్తుండటం మాత్రం వారి మధ్య ఏదో ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. 2026 ప్రారంభంలో ముంబైలో తారా సుతారియా తన కొత్త ఇంటికి మారిన సమయంలోనూ ఈ జోడీ సందడి చేయడం విశేషం. సోషల్ మీడియాలో నెటిజన్లు వీరిని 'పవర్ కపుల్' అంటుంటే.. వీరి క్లాసిక్, సైలెంట్ పర్సనాలిటీలు ఒకరికొకరు పర్ఫెక్ట్‌గా సెట్ అవుతాయని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613